విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
99492 22450
ప్రభాత సూర్య
www.suryaa.news

ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
13-1-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 01
సంచిక: 134

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## పీఎస్ఎల్వీ-సీ62 రాకెట్ ప్రయోగం విఫలం

- నాలుగో దశ ప్రారంభంలో గతితప్పిన రాకెట్
- మూడు దశల వరకూ సాఫీగానే ప్రయాణం
- పీఎస్ఎల్వీ ప్రయోగాల్లో వరుసగా రెండో ఓటమి
- ఈవోఎస్ -ఎన్1 సహా 16 ఉపగ్రహాలను కోల్పోయిన ఇస్రో
- 2026లో తొలి ప్రయోగంలోనే గట్టి ఎదురు దెబ్బ



2లో



2లో

# అశాస్త్రీయంగా జిల్లాల విభజన

### వాటిని సరిదిద్ది పాలనాపర ఇబ్బందులు తొలగిస్తాం

- రిటైడర్డ్ జడ్జినేతృత్వంలో కమిటీ ఏర్పాటు
- టీజీఓ డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో సీఎం రేవంత్
- దివ్యాంగులకు మానవీయ కోణంలో సహకారం
- ప్రణామ్ కార్యక్రమంతో వృద్ధులను ఆదుకోవాలనే నిర్ణయం
- తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే ప్రభుత్వ ఉద్యోగుల జీతాల్లో 15 శాతం కోత
- 'బాల భరోసా' పథకం, 'ప్రణామ్' డే కేర్ సెంటర్ల ప్రారంభంలో సిఎం రేవంత్

**హైదరాబాద్, ( ప్రభాత సూర్య):** తెలంగాణలో గత ప్రభుత్వం అశాస్త్రీయంగా ఏర్పాటు చేసిన కొత్త జిల్లాలు, మండలాలను రేషనలైజ్ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ టీజీఓ డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో సీఎం ఈ వ్యాఖ్యలు చేశారు.

- మిగతా 2వ పేజీలో

## ప్రభుత్వ ఉద్యోగులకు సంక్రాంతి కానుక

డీఏను 3.64 శాతం పెంచుతూ ఉత్తర్వులు జారీ



## యూరియా వాడకం తగ్గించండి

ఆదాతో పాటు ఆదాయం పెరుగుతుంది

రైతులకు మంత్రి తుమ్మల సూచన

డ్రోన్ స్ప్రేను ప్రారంభించిన మంత్రి

## పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుపై సుప్రీం విచారణ

- విచారణకు హాజరైన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- మధ్యవర్తిత్వం ద్వారా జల వివాదాలు పరిష్కరించుకోవాలి
- తెలంగాణకు సుప్రీం ధార్మసనం సూచన
- కేటాయింపులకు మించి వాడరాదన్నదే మా అభ్యంతరం: ఉత్తమ్



పోలవరం - నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుపై సుప్రీంకోర్టులో సోమవారం విచారణకు వచ్చింది.. ఈ విచారణకు తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా సుప్రీంలో తెలంగాణ సర్కార్ రిట్ పిటీషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే.

## ప్రాయోజిత పథకాల నిధుల ఖర్చులో నిర్లక్ష్యం

### ప్రజల సొమ్ము మురిగిపోతే బాధ్యులెవరని ప్రశ్న

### నిధులను సక్రమంగా ఖర్చు చేయాలని ఆదేశం

### అధికారుల తీరుపై మండిపడ్డ సిఎం చంద్రబాబు



కేంద్ర ప్రాయోజిత పథకాల నిధులు సరిగా ఖర్చు చేయకపోవడంపై సీఎం చంద్రబాబు నాయుడు మండిపడ్డారు. అమరావతిలోని సచివాలయంలో మంత్రులు, ప్రభుత్వ కార్యదర్శులు , విభాగాధిపతులతో జరిగిన కీలక సమీక్షా సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

**అమరావతి,( ప్రభాత సూర్య):** :ప్రధానంగా ప్రజల సొమ్ము మురిగిపోయేలా చేసే హక్కు ఎవరిచ్చారంటూ ప్రశ్నించారు. ఈనెల 15వ తేదీ డెడ్‌లైన్‌గా ఇచ్చినా ఎందుకు ఖర్చు చేయడం లేదని సీఎం నిలదీశారు. సామాజిక సంక్షేమం, గిరిజన సంక్షేమం, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖల్లో నిధులు ఎక్కువగా మిగిలి పోయాయని ముఖ్యమంత్రి ఆగ్రహించారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖలో సుమారు రూ.320 కోట్లు ఉంటే కేవలం రూ.120 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని పేర్కొన్నారు. ఈ నెలాఖరులోగా అన్ని నిధులు పూర్తిగా ఖర్చు చేయాలని, లేకపోతే వెంటపడతామని హెచ్చరించారు. అసెంబ్లీ సమావేశాలు ఫిబ్రవరి

2లో

## పక్కాగా పనిదినాలు.. కూలీ అమలు

- గుంతలు తవ్వే కార్యక్రమానికిచెల్లుచీటీ
- వ్యవసాయానికి ఉపాధిహామీ జోడింపు
- జీ రామ్ జీ పథకంపై దుష్ప్రచారం తగదు
- పాక్, బంగ్లాలో హిందూమహిళలను ప్రధానిని చేయమంటారా
- ఓవైసీ వ్యాఖ్యలపై కిషన్ రెడ్డి సవాల్



**హైదరాబాద్, ( ప్రభాత సూర్య):** వీబీ జీ రామ్‌జీ ఉపాధి హామీ పథకం మీద కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని

## సుప్రీం సాక్షిగా రేవంత్ ద్రోహబుద్ధి



2లో

- పోలవరం-నల్లమల్ల సాగర్ ప్రాజెక్ట్‌కు లైన్ క్లీయర్
- అర్హత లేని పిటిషన్ వేసి తెలంగాణకు ద్రోహం
- మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపణ

**హైదరాబాద్,( ప్రభాత సూర్య):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్రోహ బుద్ధి సుప్రీంకోర్టు సాక్షిగా బట్టబయలయ్యిందని మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపించారు.

## భారత్ మాకు నిజమైన భాగస్వామి

నిజమైన స్నేహితుల మధ్య విభేదాలు సహజమే

అమెరికా రాయబారి సెర్జియో గోర్ కీలక వ్యాఖ్యలు

2లో



## అబద్ధపు హామీల అధికారానికి రెండేళ్లు

ఎరువుల ఇవ్వలేని వాడు...ఏం ఉద్ధరిస్తాడు

- గెలిచిన సర్పంచ్‌లతో కెటిఆర్ ఆత్మీయ సమ్మేళనం
- ఆనాటి వైభవం అంతా కాలగర్భంలో కలిసిందని విమర్శలు

**మహబూబ్‌నగర్, ( ప్రభాత సూర్య):** అబద్ధపు హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా రాష్ట్రంలో ఎక్కడేసిన గొంగడి అక్కడే ఉన్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు సంక్రాంతి కానుక

### డీఏను 3.64 శాతం పెంచుతూ ఉత్తర్వులు జారీ

**హైదరాబాద్, ( ప్రభాత సూర్య):** సంక్రాంతి వేళ ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ సర్కార్ శుభవార్త చెప్పింది. డీఏను 3.64 శాతం పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. పెరిగిన డీఏ 2024 జులై 1 నుంచి వర్తించనుంది. జనవరి నెల వేతనంతో పెరిగిన డీఏను ప్రభుత్వం ఫిబ్రవరి 1న చెల్లించనుంది. 2023 జులై 1 నుంచి గతేడాది డిసెంబర్ 31 వరకు ఉన్న డీఏ బకాయిలను జీపీఎఫ్ ఖాతాలో జమ చేయనుంది.సోమవారం సాయంత్రం అందుకు సంబంధించిన ఉత్తర్వులను ప్రభుత్వం జారీ చేసింది. 2023, జులై 1వ తేదీ నుంచి ఈ డీఏ అమలు చేయాలని జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. 2026 జనవరి మాసంలో తీసుకునే జీతంతో కలిపి ఈ డీఏ చెల్లించనున్నట్లు ఆ ఉత్తర్వుల్లో వివరించింది. జిల్లా పరిషత్, మున్సిపాలిటీ ఉద్యోగులకు సైతం ఈ డీఏను వర్తింప చేయనున్నారు. యూనివర్సిటీ టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్‌కు కూడా ఈ డీఏ కింద నిధులు చెల్లించనున్నారు. 30.03 శాతం నుంచి 33.67 శాతానికి ఈ డీఏను ప్రభుత్వం సవరించిన విషయం విదితమే.

## భారత్ మాకు నిజమైన భాగస్వామి

**న్యూఢిల్లీ,( ప్రభాత సూర్య):** భారత్–అమెరికా మధ్య వాణిజ్య ఉద్రిక్తతల నేపథ్యంలో అమెరికా రాయబారి సెర్జియో గోర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య స్నేహబంధం నిజమైనదని అన్నారు. నిజమైన స్నేహితుల మధ్య విభేదాలు సహజమేనని, వాటిని పరిష్కరించుకుని ముందుకు సాగేందుకే వారు ప్రయత్నిస్తారని వ్యాఖ్యానించారు. 'ఇండియాతో భాగస్వామ్యం కంటే మాకు ఎవరూ ఎక్కువ కాదు. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక, వాణిజ్య సంబంధాలను మరో స్థాయికి తీసుకు వెళ్లేందుకు కృషి చేస్తాను' అని గోర్ చెప్పారు. అమెరికా–భారత్ వాణిజ్య ఒప్పందం విషయంలో సంక్లిష్టతలు ఉన్నప్పటికీ వీలైనంత త్వరగా వాణిజ్య ఒప్పందం చేసుకునేందుకు రెండు దేశాల ప్రతినిధులు నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నారని అన్నారు. ఈనెల 13న భారత్–అమెరికా ప్రతినిధులు మరోసారి సమావేశం కావాల్సి ఉందని వెల్లడించారు. వచ్చే ఏడాది లేదా రెండేళ్లలో ట్రంప్ భారత పర్యటనకు వచ్చే అవకాశం ఉందని చెప్పారు. భారత్‌కు అమెరికా రాయబారిగా ఆయన సోమవారంనాడు అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తమకు భారత్ తర్వాతే ఎవరైనా అని చెప్పారు. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద దేశమని, అందువల్ల ఒప్పందంపై ముగింపునకు తీసుకురావడం అంత తేలికైన పనికాదని, అయినప్పటికీ సాధ్యమైనంత త్వరగా ఒప్పందం కుదిరేందుకు తాము కృతనిశ్చయంతో ఉన్నామని చెప్పారు. భద్రత, కౌంటర్ టెర్రరిజం, ఇంధనం, సాంకేతికత, విద్య, ఆరోగ్యం వంటి రంగాల్లో రెండు దేశాల మధ్య పరస్పర సహకారం కొనసాగుతుందని తెలిపారు. సిలికాన్ ఆధారిత సాంకేతికతలను రక్షించడానికి, మెరుగుపరచడానికి ఉద్దేశించిన 'ప్యాక్స్ సిలికా' కూటమిలోకి పూర్తి సభ్యత్వ దేశంగా భారత్‌ను ఆహ్వానిస్తున్నామని గోర్ వెల్లడించారు. కూటమిలో అమెరికా, జపాన్, సౌత్ కొరియా, యూకే, ఇజ్రాయెల్ దేశాలు కలిసి పనిచేయనున్నట్టు చెప్పారు.

## ప్రాయోజిత పథకాల నిధుల ఖర్చులో నిర్లక్ష్యం

మొదటి, రెండో వారాల్లో పెట్టి, మార్చి 15 నాటికి అంతా ముగించాలని ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. మార్చి 15 నుంచి సెక్రటరీలు ఢిల్లీ వెళ్లి డబ్బులు తెస్తారని చూస్తుంటే ఇలా చేస్తారా అని నిలదీశారు. ఇలా అయితే వారానికి ఒకసారి మీటింగ్ పెట్టాలా? అని ప్రశ్నించారు. అన్ని శాఖలతో పోల్చితే ఫైనాన్స్ శాఖ మాత్రం బాగా పనిచేస్తోందని ప్రశంసించిన సీఎం... వారే ఇతర శాఖల వెంటపడుతున్నారని తెలిపారు. ఈనెలాఖరులోగా కేంద్ర పథకాల డబ్బులు ఖర్చు చేసి, మార్చి నాటికి అందరూ ఢిల్లీ వెళ్లి డబ్బులు తీసుకురావాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ప్రజల ఆశలను నిలబెట్టామని.. వారిలో విశ్వాసాన్ని మళ్లీ కల్పించామని సీఎం చంద్రబాబు అన్నారు. 2025 ఏడాది మంచి ఫలితాలను ఇచ్చిందని చెప్పారు. విధ్వంసమైన వ్యవస్థల నుంచి సుపరిపాలనను గాడిలో పెట్టామన్నారు. సూపర్‌సిక్స్ ద్వారా సంక్షేమం, అభివృద్ధిని వేగంగా చేయగలిగామని.. ఈ ఏడాది కూడా మరింత కష్టించి పని చేద్దామన్నారు. జీఎస్‌డీపీ, ఆర్టీజీఎస్, పట్టాదారు పాస్ పుస్తకాలు తదితర అంశాలపై చర్చించారు. తల్లికి వందనం ద్వారా 67 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.10,090 కోట్లు జమ చేశామని సీఎం అన్నారు. స్త్రీశక్తి పథకం ద్వారా 3.5కోట్ల మంది మహిళలు ప్రయాణాలు చేశారని.. దీనికోసం ఇప్పటి వరకు రూ.1,114 కోట్ల వ్యయం చేశామని చెప్పారు. అన్నదాత సుఖీభవ కింద 46లక్షల మంది రైతులకు రూ.6,310 కోట్లు ఖాతాల్లో వేశామని వివరించారు. ఏడాదిన్నరలో 50వేల కోట్ల మేర పింఛన్లు అందించడంతో సంక్షేమంలో కొత్త మైలురాయిని సాధించామని సీఎం పేర్కొన్నారు.

## పీఎస్‌ఎల్వీ-సీ62 రాకెట్ ప్రయోగం విఫలం

సూళ్లూరుపేట: అంతరిక్ష ప్రయోగాల్లో వరుస విజయాలతో దూసుకెళ్తున్న ఇస్రోకు ఈ ఏడాది ప్రారంభంలోనే గట్టి ఎదురు దెబ్బ తగిలింది. ఇస్రో విజయాశ్వంగా పేరుగాంచిన పీఎస్‌ఎల్వీ రాకెట్ తన గమ్య ప్రయాణంలో అంతరిక్షంలో దారితప్పింది. దేశ రక్షణ రంగానికి, వాతావరణంలో సంభవించే మార్పుల గురించి తెలుసుకునేందుకు చేపట్టిన అత్యంత కీలకమైన ఈవోఎస్ -ఎన్1 ఉపగ్రహంతో పాటు మరో 15 చిన్న ఉపగ్రహాలను నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశపెట్టడంలో పీఎస్‌ఎల్వీ-సీ62 రాకెట్ విఫలమైంది. శ్రీహరికోటలోని షార్ నుంచి సోమవారం ఉదయం 10.18 గంటలకు నింగిలోకి ఎగిరిన పీఎస్‌ఎల్వీ-62 రాకెట్ గమనం తొలి నుంచీ శాస్త్రవేత్తల ఆశించిన మేరకు సాగలేదు. అయినా తొలి మూడు దశలను నిర్దేశిత సమయానికే పూర్తి చేసుకుంది. తర్వాత వేగం తగ్గింది. నాలుగో దశ ప్రారంభం కాగానే ద్రవ ఇంధనంతో కూడిన మోటారులో మంటలు ఆగిపోయి నేరుగా వెళ్లాల్సిన రాకెట్ ఒక్కసారిగా ఒకేచోట రౌండ్లు తిరుగుతూ చక్కర్లు కొట్టింది. షెడ్యూల్ ప్రకారం 18.9 నిమిషాల్లో ఈవోఎస్ -ఎన్1తోపాటు మిగిలిన ఉపగ్రహాలనూ కక్ష్యలోకి చేర్చాలి. 8 నిమిషాల్లోనే సాంకేతిక లోపం తలెత్తడంతో.. భూపరిశీలన కోసం పంపిన వ్యూహాత్మక ఉపగ్రహం ఈవోఎస్ -ఎన్1 (అన్వేష) సహా వివిధ దేశాలకు చెందిన మొత్తం 16 ఉపగ్రహాలనూ ఇస్రో కోల్పోయింది.

## యూరియా వాడకం తగ్గించండి

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్):** పంటలకు యూరియా వాడటం వల్లే నష్టం కలుగుతోందని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. యూరియా వాడకం క్రమంగా తగ్గించాలని సూచించారు. అన్నదాతలకు పెట్టుబడి ఖర్చు తగ్గాలని, ఆదాయం పెరగాలని పేర్కొన్నారు. రసాయన ఎరువుల వినియోగం తగ్గిస్తే ఆదాతో పాటు ఆదాయం పెరుగుతుందన్నారు. సోమవారం రఘునాథపాలెం మండలం చింతగుత్తిలో డ్రోన్ స్ప్రేను మంత్రి తుమ్మల ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. తాను పురుగులమందులకు వ్యతిరేకమని చెప్పుకొచ్చారు మంత్రి తుమ్మల. పంటకు కొట్టాల్సిన దానికంటే ఎక్కువ పురుగులమందు కొట్టి భూమాతను చంపేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాచురల్ ఫార్మింగే ఉత్తమమని.. దీనిపై రైతన్నలు దృష్టిసారించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి పురుగులమందుల డూప్లికేట్ కంపెనీలు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు.

## పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుపై సుప్రీం విచారణ

పరిష్కరించుకోవాలని కూడా మార్గనిర్దేశంచేసింది. కేంద్ర ప్రభుత్వం నియమించిన ఉన్నతస్థాయి కమిటీ వద్ద తెలంగాణ వాదనలు వినిపించుకోవచ్చనీ అభిప్రాయపడింది.అయితే.. తెలంగాణ ప్రభుత్వంతో మాట్లాడి మళ్లీ తమ వాదనలు వినిపిస్తానని గత విచారణ సందర్భంగా సీనియర్ కౌన్సిల్ అభిషేక్ మను సింఘ్వీ తెలిపారు. నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేనందున ప్రాజెక్టు పనులు ఆపాలని తెలంగాణ సర్కార్‌కు తెలిపింది. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. రాష్ట్రం తరపున సీనియర్ న్యాయవాది అబిషేక్ మను సింఘ్వీ మరోసారి వాదనలు వినిపిస్తున్నారు. పోలవరం ప్రాజెక్టు నుంచి బనకచర్ల హెడ్ రెగ్యులేటర్ లేదా నల్లమల సాగర్ జలాశయానికి లింక్ చేసేలా గోదావరిపై ఏపీ ప్రాజెక్టు నిర్మిస్తోందంటూ రిట్ పిటిషన్‌లో తెలంగాణ పేర్కొంది. ఈ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవని, ఆ పనులను తక్షణమే నిలిపివేసేలా పోలవరం ప్రాజెక్టు అథారిటీని ఆదేశించాలని అభ్యర్థించింది. కేంద్ర ప్రభుత్వం అనుమతించిన మేరకే పోలవరం ప్రాజెక్టు స్వరూపం ఉండాలని, విస్తరణ పనులు చేపట్టడం చట్టవిరుద్ధమని పిటీషన్‌లో పేర్కొంది. తమ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా నల్లమల సాగర్ ప్రాజెక్టు ప్రీ ఫీజిబిలిటీ రిపోర్టును కేంద్ర ప్రభుత్వం పరిశీలించడం సమంజసం కాదని చెప్పింది. ఈ ప్రాజెక్టుపై తదుపరి చర్యలు చేపట్టరాదంటూ జలశక్తి మంత్రిత్వ శాఖ, కేంద్ర జలసంఘం, గోదావరి నదీ యాజమాన్య బోర్డులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని రిట్ పిటిషన్‌లో పేర్కొంది తెలంగాణ. అయితే.. వరద జలాలను మాత్రమే తాము వాడుకుం టున్నామని ఆంధ్రప్రదేశ్ బదులిచ్చింది. బచావత్ ట్రిబ్యునల్ తీర్పునకు విరుద్ధంగా పోలవరం నుంచి గోదావరి జలాలు తరలించేందుకు ఉద్దేశించిన ప్రాజెక్టును నిలిపివేయాలని తెలంగాణా సర్కార్ పిటిషన్‌లో ప్రస్తావించింది. గోదావరిపై నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టు నుంచి 200 టీఎంసీల నీటిని బొల్లాపల్లి రిజర్వాయర్ ద్వారా నల్లమల్ల సాగర్‌కు తరలించేందుకు ఏపీ ప్రభుత్వం ఈ కొత్త ప్రాజెక్టును ప్రతిపాదిం చిందని చెబుతోంది. ఈ ప్రాజెక్టును నిలిపివేయాలని ఇదివరకే కేంద్ర జలశక్తి శాఖకు, జల వనరుల సంఘానికి లేఖ రాసింది. పోలవరం నల్లమల్ల సాగర్ కోసం ఏపీ ప్రభుత్వం టెండర్ నోటిఫికేషన్ జారీ చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది తెలంగాణ. తమ ప్రయోజనాలకు నష్టం కలిగించే నిబంధనలు, విభజన చట్టానికి వ్యతిరేకంగా బనకచర్ల లింకు ప్రాజెక్టు చేపట్టకుండా చూడాలని కోరింది.కేటాయింపుల కంటే ఎక్కువ నీళ్లు వాడొద్దనేది ముఖ్యమైన అంశం అని మంత్రి ఉత్తమ్ అన్నారు. ఏపీ ప్రభుత్వం అనేకసార్లు ఉల్లంఘనలకు పాల్పడింది. వాటిని సుప్రీంకోర్టు దృష్టికి తీసుకొచ్చాం. స్టాప్ వర్క్ ఆర్డర్‌ను అమలు చేయడం లేదని తెలిపాం. ఏపీకి కేటాయించింది 484.5 టీఎంసీలు.. కానీ ఎక్కువగా ఉపయోగించుకునేం దుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. గోదావరి, కృష్ణా బోర్డులు, అపెక్స్ కౌన్సిల్ అనుమతులు లేకుండా ఏపీ ప్రభుత్వం ముందుకెళ్తోందని కోర్టు దృష్టికి తీసుకెళ్లాం. ముందు డిజైన్ చేసినదానికంటే అదనంగా ఏమీ చేయడానికి వీల్లేదని వాదించాం. పోలవరం ప్రాజెక్టు ఒరిజినల్ ఫామ్‌కు అదనంగా మార్పులు చేయడానికి వీల్లేదని వాదనలు వినిపించాం .

## సుప్రీం సాక్షిగా రేవంత్ ద్రోహబుద్ధి

పోలవరం–నల్లమల్ల సాగర్ ప్రాజెక్ట్ కేసులో తెలంగాణ దాఖలు చేసిన పిటిషన్ విచారణకు అర్హత లేదని సోమవారం సుప్రీం కోర్టు తేల్చి చెప్పింది. ఈ విషయంపై హరీష్ రావు ఒక వీడియోను విడుదల చేశారు. నాడు బీఆర్ఎస్ హయాంలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో రైతులతో రిట్ వేయించి మరీ ఏపీ ప్రభుత్వం ప్రాజెక్టుకు స్టే సాధిస్తే, ఇక్కడి చేతగాని కాంగ్రెస్ సర్కారు మాత్రం ఉద్దేశపూర్వకంగానే విచారణ అర్హత లేని పిటిషన్ వేసి తెలంగాణకు తీరని అన్యాయం చేసిందని ఆరోపించారు. ఈ మాత్రం దానికి ఉత్తమ్ కుమార్ సూటు బూటు వేసుకొని ఢిల్లీ దాకా పోవాల్సిన అవసరం ఉందా? అంటూ ప్రశ్నించారు. సివిల్ సూట్ ఫైల్ చేస్తామని తెలంగాణ ప్రభుత్వం చెప్పడం అంటే, పోలవరం నల్లమల సాగర్ ప్రాజెక్టు కట్టుకోవడానికి ఏపీకి గడువు ఇవ్వడమేనని స్పష్టం చేశారు. ఏపీ, తెలంగాణతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక వాదనలు కూడా వినడం అనేది ఏండ్లు గడిచినా ముగియని కథేనని అన్నారు.బలహీనమైన రిట్టు వేసి సంక్రాంతి పండుగ సందర్భంగా రేవంత్ చంద్రబాబుకు గురు దక్షణ చెల్లించుకున్నాడని విమర్శించారు. గురుదక్షిణ కోసం తెలంగాణకు ద్రోహం చేస్తుంటే బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదు. తప్పకుండా పోరాటం చేస్తామని హరీష్ రావు వెల్లడించారు.

# అశాస్త్రీయంగా జిల్లాల విభజన

రాష్ట్ర పాలనలో సమస్యలు సృష్టించిన ఈ జిల్లాల ఏర్పాటును సమీక్షించి సరిదిద్దుతామని ఆయన స్పష్టం చేశారు. ఇది రాష్ట్రంలోని పాలనా వ్యవస్థను మరింత సమర్థవంతం చేయడానికి అవసరమన్నారు.గత ప్రభుత్వం అశాస్త్రీయంగా కొత్త జిల్లాలు ఏర్పాటు చేయడం వల్ల పాలనపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లిందని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. జిల్లాల సరిహద్దులు మార్చాలని విజ్ఞప్తులు వస్తున్నాయని, త్వరలో జిల్లాల పునర్విభజన కోసం విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలో కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆ కమిటీ రాష్ట్రమంతా తిరిగి అభిప్రాయాలు స్వీకరిస్తుందని చెప్పారు. రాచకొండ కమిషనరేట్ పేరు సహేతుకంగా లేదనే మార్చినట్లు చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులకు కొత్త జిల్లా కేంద్రాల్లో ఇళ్ల స్థలాలు ఇస్తామని సీఎం వెల్లడించారు. వరంగల్, హనుమకొండ జిల్లాలను కలపాలని ప్రజల నుంచి డిమాండ్ వస్తోందని.. ఇలాంటి సమస్యలను పరిష్కరించడానికి త్వరలో రిటైర్డ్ జడ్జి నేతృత్వంలో ఓ కమిషన్ ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. ఈ కమిషన్ ఆరు నెలలపాటు క్షేత్రస్థాయిలో పర్యటించి జిల్లాలు, మండలాల రేషనలైజేషన్ పై నివేదిక సమర్పిస్తుందని సీఎం చెప్పారు. అన్ని జిల్లాల్లో మండలాలు సమానంగా ఉండేలా చర్యలు తీసుకుంటామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అలాగే, బ్జడెట్ సమావేశాల్లో ఈ అంశంపై చర్చించి, అన్ని పార్టీల అభిప్రాయాలు తీసుకుంటామని, విధివిధానాలు రూపొందిస్తామని రేవంత్ రెడ్డి తెలిపారు. కమిషన్ నివేదిక ఆధారంగానే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులను ప్రభుత్వ సారథులుగా సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. 'మా ప్రభుత్వ వారదులు.. సారథులు ప్రభుత్వ ఉద్యోగులే. ఆనాడు ప్రభుత్వం తప్పుడు పనులను ఉద్యోగులపై ఒత్తిడి చేసి



అమలు చేయించింది. పెద్ద దిక్కుగా ఉండాల్సిన వ్యక్తి ఫామ్ హౌజ్‌లో పడుకున్నారు' అని రేవంత్ రెడ్డి విమర్శించారు. 'నేను అన్నగా వచ్చాను. ఇప్పుడు నేను 18 గంటలు పనిచేస్తున్నాను. ఈరోజు డీఏ ఫైల్ మీద సంతకం చేసి వచ్చాను. దీంతో ప్రభుత్వానికి రూ.227కోట్ల భారం పడుతుంది' అని రేవంత్ రెడ్డి ఉద్యోగులనుద్దేశించి మాట్లాడారు.ఉద్యోగుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం. ప్రతీ ఉద్యోగికి రూ.1.02 కోట్ల ప్రమాద బీమా పథకాన్ని త్వరలో అమలు చేస్తాం. ఉద్యోగులు, ప్రభుత్వం వేరువేరు కాదు. ఇద్దరం కలిస్తేనే ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయి' అని సీఎం అన్నారు. అలాగే, భూములు, ఇసుక, ఉప్పు సబ్సిడీలో అవకతవకలు జరుగుతున్నాయని, వాటిని నిరోధిస్తే ప్రభుత్వ ఆదాయం మెరుగవుతుందని సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు. తాను ఇప్పటివరకు ఒక్క రోజు కూడా సెలవు తీసుకోలేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తీసుకుందామని అనుకున్నా.. ఏదో ఒక పని వచ్చి పడుతోందన్నారు. ప్రభుత్వంలో ఉన్న 200 మంది మాత్రమే రాష్ట్రాన్ని నడపలేరని, 10.50లక్షల ప్రభుత్వ ఉద్యోగులే రాష్ట్రాన్ని నడిపిస్తున్నారని అన్నారు. ఉద్యోగులే ప్రభుత్వ సారథులు, వారధులు. వారి సమస్యల పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యం. ఉద్యోగుల్లో కూడా నేను అంటే నచ్చని వారు చాలా మంది ఉండొచ్చు. నేను వచ్చాక ఉద్యోగుల జీతాలు ఎలా వస్తున్నాయో మీరే గమనించాలి. ఉద్యోగుల డీఏ దస్త్రాలపై సంతకం చేసి ఇక్కడికి వచ్చాను. ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి రూ.కోటి బీమా ఇవ్వాలని నిర్ణయించాం. ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలు రూ.12వేల కోట్లు మేర పెండింగ్‌లో ఉన్నాయి. పన్ను వసూళ్లలో అవకతవకలు అరికడితే రావాల్సిన నిధులు వస్తాయి.

## అబద్ధపు హామీల అధికారానికి రెండేళ్లు

(మొదటి పేజీ తరువాయి)

ఎరువలే సక్కగ ఇవ్వలేనోడు..ఇక రైతులను ఏం ఉద్ధరిస్తాడని సిఎం రేవంత్‌పై విరుచుకుపడ్డారు.మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ తరపున గెలిచిన సర్పంచ్‌లు, వార్డు సభ్యులతో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గెలిచిన సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు అభినందనలు తెలియజేశారు. పోరాడి ఓడిన వారిని కూడా అభినందించారు. ఆ తర్వాత ఆయన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా రాష్ట్రాన్ని ఏమాత్రం అభివృద్ధి చేయకపోవడంపై మాట్లాడారు. 'గతంలో నేను మున్సిపల్ మంత్రిగా పనిచేసిన. 2014 కంటే ముందు మహబూబ్ నగర్ పట్టణం ఎట్లుండే ఇయ్యాల ఎట్లున్నది.. అనేది చూస్తున్న మీ అందరికీ తెలుసు. ఒక్క మహబూబ్‌నగరే కాదు, నారాయణపేట, వనపర్తి, నాగర్‌కర్నూల్, గద్వాల్ ఇలా ఈ జిల్లాలో ఏ పట్టణం చూసినా ఎట్ల అభివృద్ధి చెందినయో మీరందరూ చూసింద్రు. ఈ పట్టణాలు 2014కు ముందు ఎట్టుండె, ఇప్పుడు ఎట్టున్నయో మీరు గమనించండి. కేసీఆర్ నాయకత్వంలో ఒక్కటి రెండు కాదు, అన్ని పట్టణాలను అభివృద్ధి చేసుకున్నం. అన్ని పల్లెలను అభివృద్ధి చేసుకున్నం' అని చెప్పారు. 'పట్టణ ప్రగతి, పల్లె ప్రగతి కార్యక్రమాల కింద.. పల్లె, పట్టణం అన్న తేడా లేకుండా బ్రహ్మాండంగా అభివృద్ధి చేసినం. సరే అసెంబ్లీ ఎన్నికల్లో మనం కొద్ది తేడాతో ఓడిపోయినం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లయ్యింది. ఎక్కడేసిన గొంగడి అక్కడే అన్నట్లు ఒక్క పని కూడా కొత్తగా చేసింది లేదు. పల్లెల్లో కేసీఆర్ నాయకత్వంలో ట్రాక్టర్‌లు పెట్టి, నీటి ట్యాంకర్‌లు పెట్టి, చెట్లు పెట్టి, ఇంటింటికి నల్లా పెట్టి, ప్రతి పల్లె వీధుల్లో స్ట్రీట్ లైట్‌లు పెట్టి, డంపింగ్ యార్డులు పెట్టి, వైకుంఠధామాలు కట్టి, పల్లె ప్రకృతి వనాలు కట్టి బ్రహ్మాండమైన అభివృద్ధిని కేసీఆర్ చూపించారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలో ట్యాంకర్లలో నీళ్లు లేవు, ట్రాక్టర్‌లో డీజిల్ లేదు. వీధుల్లో లైట్లు వెలుగుతలేవ్' అని విమర్శించారు.

## పక్కాగా పనిదినాలు..కూలీ అమలు

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. కొత్త చట్టంతో ఈ పథకంలో సాంకేతికత ఉపయోగించామన్నారు. పారదర్శకత, జవాబుదారీతనం తీసుకురావడంతో పాటు వంద రోజుల పనిదినాలను 125కి పెంచామన్నారు. వ్యవసాయ సీజన్‌లో కూలీల కొరత లేకుండా.. వ్యవసాయానికి అనుసంధానం చేస్తున్నామన్నారు. వ్యవసాయ సీజన్ లేనప్పుడు 125 పని దినాలు దొరికేలా చూస్తామన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రాలకి అదనపు భారం పడుతుంది. అయితే, కేంద్రం కూడా అదనంగా ఖర్చు పెడుతుంది. కూలీల పేరుతో నకిలీ జాబ్ కార్డులు తయారు చేసే దళారీ వ్యవస్థను నిర్మూలించడమే ఈ చట్టం ఉద్దేశం. నీతి ఆయోగ్ సూచనలతో కొత్త ఉపాధి హామీ పథకంలో మార్పులు చేశాంఅని తెలిపారు. ఉపాధి హామీ పథకాన్ని తీసేశారంటూ బీజేపీపై కొందరు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకంలో గతంలో చాలా అవకతవకలు, అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ఒక సంవత్సరం ఒకచోట గుంతలు తవ్వితే మరుసటి ఏడాదీ అదే ప్రాంతంలో తవ్వేవారని విమర్శించారు. దేశంలో అనేక మార్పులు, సంస్కరణలు చేస్తున్నామని.. మార్పులకు అనుగుణంగానే ఉపాధి హామీ పథకం పేరును మార్చామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. వీబీ–జీ రామ్ జీ ద్వారా గోడౌన్‌లు నిర్మించాలని నిర్ణయించామని ఆయన వెల్లడించారు. అలాగే వ్యవసాయ రంగానికి దీనిని అనుసంధానం చేస్తామని కూడా మంత్రి వివరించారు. పని ఇవ్వలేని పరిస్థితుల్లోనూ పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. 'ఇది కేవలం గుంతలు తవ్వే పథకం కాదు.. దేశాన్ని అభివృద్ధి చేసే పథకం' అని కేంద్ర మంత్రి ఉద్ఘాటించారు.

# యువతకి స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద

## జాతీయ యువజన అవార్డు గ్రహీతలు
## రెండ్ల కళింగ శేఖర్, అలువాల విష్ణు




**రామడుగు,జనవరి 12(ప్రభాత సూర్య):** స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తి ప్రదాత అని జాతీయ యువజన అవార్డు గ్రహీతలు రెండ్ల కళింగ శేఖర్, అలువాల విష్ణు లు అన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని రామడుగు మండలంలోని వేదిర గ్రామ పంచాయతీ పరిధిలోని వేదిర ఎక్స్ రోడ్డు స్వామి వివేకానంద చౌరస్తా వద్ద గల స్వామి వివేకానంద జయంతి సందర్భంగా అయన విగ్రహనికి జాతీయ యువజన అవార్డు గ్రహీత అవార్డు అలువాల విష్ణు ఆధ్వర్యంలో మండలం లోని పలువురు ప్రజాప్రతినిధులను అధికారులు, యువజన సంఘాల ప్రతినిధులు పూల మాలలు వేసి నివాళులు అర్పించడం జరిగినది. అనంతరం నూతనంగా గెలిచిన యువజన సంఘాల ప్రతినిధులను చేనేత చాలువ మొక్కను అందజేసి జాతీయ యువజన అవార్డు గ్రహీత అలువాల విష్ణు సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ యువజన అవార్డు గ్రహీతలు రెండ్ల కళింగ శేఖర్, అలువాల విష్ణులు మాట్లాడుతూ భారతదేశానికి ఆధ్యాత్మిక, సామాజిక, సాంస్కృతిక గర్వకారణమైన మహానుభావుడు స్వామి వివేకానంద అని వారు పేర్కొన్నారు. యువతే దేశ భవిష్యత్తు అని విశ్వసించిన స్వామి వివేకానంద, యువతలో ఆత్మవిశ్వాసం, ధైర్యం, క్రమశిక్షణ, దేశభక్తి పెంపొందించాలని తన బోధనల ద్వారా తెలియజేశారని వారు అన్నారు. "లేచిరండి మేల్కొనండి లక్ష్యాన్ని చేరే వరకు ఆగవద్దు" అన్న ఆయన సందేశం నేటికీ యువతకు మార్గదర్శకంగా నిలుస్తోందని వారు తెలిపారు. విద్య అనేది కేవలం ఉపాధి కోసం కాకుండా వ్యక్తిత్వ వికాసానికి, మానవ విలువల అభివృద్ధికి ఉపయోగపడాలని స్వామీజీ బోధించారని గుర్తు చేశారు. శారీరకంగా, మానసికంగా, నైతికంగా బలమైన యువతే బలమైన భారతదేశాన్ని నిర్మించగలదని ఆయన నమ్మకం అని వారు అన్నారు. ఈ సందర్భంగా దేశంలోని యువత అంతా స్వామి వివేకానంద ఆశయాలు, సిద్ధాంతాలను తమ జీవితాల్లో ఆచరణలో పెట్టాలని వారు పిలుపునిచ్చారు. సమాజ సేవ, పేదల అభ్యున్నతి, జాతీయ సమైక్యతకు యువత ముందుండాలని వారు కోరారు. స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకొని ప్రతి యువకుడు, యువతి దేశ నిర్మాణంలో భాగస్వాములై భారతదేశాన్ని విశ్వగురువుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రామడుగు ఎంపీఓ శ్రావణ్ కుమార్, సర్పంచులు శనిగరపు అంజన్ కుమార్, మోడీ రవి, మేకల మల్లీశ్వరి ప్రభాకర్ యాదవ్, రెండ్ల శ్రీనివాస్, ఉప సర్పంచ్లు, దుద్యాల రాజిరెడ్డి, కటకం మనీష్, యువజన సంఘాల సమితి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు అమీరశెట్టి భూమిరెడ్డి, ఎన్.ఎస్.ఎస్.జాతీయ ఇందిరా గాంధీ అవార్డు గ్రహీత రేండ్ల శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్ వివిధ పార్టీల నాయకులు, యువజన సంఘాల ప్రతినిధులు జవ్వాజి హరీష్, బొమ్మరి వేణి తిరుపతి, శనిగరపూ అర్జున్ కుమార్, లేఖ రాజు, జవ్వాజి అజయ్, అలువాల శంకర్, నాగుల రాజశేఖర్, పోచంపల్లి నరేష్, కొడిమ్యాల రాజేశం, అంబటి వినోద్, , రెండ్ల అంజి, నేరెళ్ల మారుతి, పర్లపల్లి రాజు, నిట్టూ బీరయ్య, మహేష్, అశోక్ రెడ్డి,కిరణ్ తేజా, రేణికుంట బాపురాజు, మచ్చ రమేష్, గాధం మాణిక్యం, చంటి వెంకటేష్, మహేష్, అంజన్ కుమార్, స్వామి , శ్రీనివాస్, బాబు, తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఆదేశానుసారం సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ చేసిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

**సంస్థాన్ నారాయణపురం, జనవరి 12(ప్రభాత సూర్య):** ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ ఆదేశానుసారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన లబ్ధిదారుడు చిలివేరు యాదయ్య కు52,000 రూపాయల చెక్కును సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి చేతుల మీదుగా లబ్ధిదారునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాచకొండ రమేష్ బాబు, పున్నం యాదగిరి, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, బద్దుల మురళీ యాదవ్, బానోతు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చెన్నగిరి లక్ష్మీ నరసింహ స్వామి ఆటో ట్రాలీ అసోసియేషన్ ఆర్థిక సహాయం



**సంస్థాన్ నారాయణపురం, జనవరి 12(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో శ్రీ చెన్నగిరి లక్ష్మీనరసింహస్వామి ఆటో ట్రాలీ అసోసియేషన్ ఆధ్వర్యంలో తోటి ఆటో కార్మికుడు కోర్ర నాను కుమారుడు కోర్ర ఓం గణేష్ ఆసుపత్రి ఖర్చులకోసం శ్రీ చెన్న గిరి లక్ష్మీ నరసింహ స్వామి ఆటో ట్రాలీ అసోసియేషన్ కలిసి 10,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు జనగాం అంజయ్య, అధ్యక్షులు వద్దేపల్లి రాములు, ఉపాధ్యక్షులు చిలివేరు నరసింహ, చింతకింది వీరయ్య,చెదురువెల్లి యాదగిరి,కోశాధికారి చింతకింది నరసింహ,ఎస్కే గౌస్ పాషా,దుర్గం అశోక్,కొన్ రెడ్డి నర్సింహ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**సంస్థాన్ నారాయణపురం, జనవరి 12(ప్రభాత సూర్య):** తెలంగాణ రజక వృత్తిదారుల మండల కన్వీనర్ రాచకొండ రమేష్ ఆధ్వర్యంలో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నారాయణపురం సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మిలింగస్వామి, సర్వేలు సర్పంచ్ చిలక రాజు చందనరాజు,వాయిలపల్లి సర్పంచ్ ఐతరాజు సరళ చంద్రయ్య,మాజీ ఎంపీపీ గుత్తా ఉమాదేవి ప్రేమ్ చందర్ రెడ్డి వారి చేతుల మీదుగా ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యాయులు మందుగుల బాలకృష్ణ,మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, శ్రీ వెంకటేశ్వర రజక సహకార సంఘం అధ్యక్షులు, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, వార్డ్ మెంబర్ బల్గూరి శివ, చెల్మ ముత్యాలమ్మ దేవాలయ కార్యదర్శి పున్నం యాదగిరి, రజక సంఘం నాయకులు ఏపూరి గోపాలు,బాతరాజు సాయిలు,రాచకొండ జంగయ్య రాచకొండ స్వామి, రాచకొండ లింగస్వామి , మైనార్టీ నాయకులు ఎండి రహీం షరీఫ్,చిలువేరు అంజయ్య,బద్దుల మురళి,భానునోతు కిరణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లె ప్రకృతి వనం పనులను పరిశీలించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

**సంస్థాన్ నారాయణపురం, జనవరి 12(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించి అందులో జరుగుతున్న పనులను పరిశీలించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మందు గుల బాలకృష్ణ,మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, వార్డు మెంబర్ బల్గురు శివ, చిలువేరు అంజయ్య, పున్నం యాదగిరి, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, రాస మల్ల వెంకటయ్య, బొమ్మరగొని రవి, మున్నూరు ప్రవీణ్, హర్షద్, సాధిక్ ఖురేషియా, టెక్నికల్ అసిస్టెంట్ సైదులు, ఫీల్డ్ అసిస్టెంట్ చిలువేరు నరసింహ తదితరులు పాల్గొన్నారు



## గుడిమల్కాపురం ప్రీమియర్ లీగ్--2026 ప్రారంభోత్సవం



**సంస్థాన్ నారాయణపురం, జనవరి 12( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల గుడిమల్కాపురం ప్రీమియర్ లీగ్--2026 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమం గుడిమల్కాపురం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంస్థాన్ నారాయణపురం ఎస్ఐ జగన్ హాజరై క్రీడాకారులను ఉత్సాహపరిచారు. రిబ్బన్ కట్ చేసి క్రీడాకారులని పరిచయం చేసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఐ జగన్ మాట్లాడుతూ యువత క్రీడల వైపు మొగ్గుచూపి శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణను అలవర్చుకోవాలని సూచించారు. ఇలాంటి గ్రామీణ స్థాయి క్రీడా పోటీలు యువ ప్రతిభను వెలికితీసేందుకు దోహదపడతాయని అన్నారు.ఈ సందర్భంలో స్వామి వివేకానంద జయంతి కార్యక్రమంను కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానందుల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన యువతకు ఇచ్చిన సందేశాలు, దేశ నిర్మాణంలో యువత పాత్రపై వక్తలు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మన్నె శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ముద్దంగుల నరసింహ, సంస్థాన్ నారాయణపూర్ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి , మాజీ ఎంపీపీ ఉమా ప్రేమ్చందర్ రెడ్డి , టీచర్ నరసింహ , గుడిమల్కాపూర్ ఉప సర్పంచ్ సైదులు , టిఆర్ఎస్ పార్టీ నాయకులు మన్నె ఇంద్రసేనారెడ్డి , టిఆర్ఎస్ పార్టీ నాయకులు బోయశ్రీ రాములు, బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుల వీరమళ్ళ కార్తీక్, టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకులు తరుణ్, పల్లగట్టు తండా మాజీ సర్పంచ్ కిషన్ నాయక్, ఏడో వార్డ్ సభ్యుడు సయ్యద్ పాషా , కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్, స్వామి గారు సర్వేలు,ఆర్గనైజర్స్ ఉడుగు సందీప్, సయ్యద్ సాహెబ్ , మన్నె శశివర్ధన్ , గాదె సాయి వంశీ, నాగరాజు, మున్నా, సమీర్ , విగ్నేష్, నవీన్ , కిషోర్, శివ తదితరులు పాల్గొన్నారు.

## మోస్ట్ వాంటెడ్ గంజాయి స్మగ్లింగ్ ముఠా అరెస్ట్..

### పలు కేసు లలో పోలీస్ ల నుండి తప్పించుకొని తిరుగుతున్న గంజాయి స్మగ్లర్.


### గ్యాంగ్ లీడర్ మహారాష్ట్ర కు చెందిన సచిన్ గంగారాం




**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 12:** సైబరాబాద్ కమిషనరేట్ పటాన్ చెరు పోలీస్ స్టేషన్ పరిధిలో ముత్తంగి టోల్ గేట్, ఎగ్జిట్ - 3 వద్ద గంజాయి తో పారిపోతున్న ముఠా ను పట్టుకున్న మేడ్చల్ ఎస్.ఓ.టీ పోలీసుల, పటాన్చెరు పోలీసులు రూ. 46 లక్షల విలువ గల 92 కిలోల గంజాయి, రూ.11 వేల నగదు, కారు, డీసీఎం, ఐదు సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకున్న పోలీసులు మహారాష్ట్ర, సోలాపూర్ నకు చెందిన సచిన్ గంగారం, మహేష్, విజయ్ అనే ముగ్గురు ని అదుపులోకి తీసుకుని పటాన్ చెరు పోలీసులకు అప్పగించిన ఎస్ ఓ టీ పోలీసులు మీడియా కు వివరాలు వెల్లడించిన రామచంద్రాపురం ాజూ శ్రీనివాస్ కుమార్ నిందితులు గత కొని సంవత్సరాలు గా ఆంధ్రా ఒరిస్సా సరిహద్దు నుండి గంజాయి సేకరించి మహారాష్ట్రకు సరఫరా చేస్తున్నట్లు వెల్లడి. మోస్ట్ వాంటెడ్ గంజాయి ముఠా గ్యాంగ్ లీడర్ గంగారం మారుతి చవాన్ తో పాటు మహేష్ రవీంద్ర వట్కర్, విజయ్ చవాన్ లను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలింపు.



## చైనా మంజా మృత్యుమాంజా



**కూకట్ పల్లి,జనవరి 12 (ప్రభాత సూర్య) :**

సంకురాతిరొస్తుందంటే
పిల్లలకెంత సంబురం
రంగులపేపరుకు నలువైపులా పోటుబెట్టి
చీపురుపుల్లనో వెదురుబద్దనో
విల్లులా వొంచి వొడుపుగా బిగించి
మెత్తటి మెతుకులు చిదిమో
మైదానో, తుమ్మ బంకనో తోకంటించి
సన్నదారమో.. మొద్దుదారమో.. కట్టి
మైదానాల్లో ఎగరేసిన ఆ...
చిన్నప్పటి పతంగి ఎంతహృద్యం.

రసాయనాలు గాజుపెంకులు
రంగరించిన
యమపాశంలా మాంజా
క్రృత్రిమతను దెబ్బతీసి
కుత్తుకలు కోసేస్తుంటే
బతుకు చెల్లిన బాల్యాలెన్నో..

దేశీపతంగి దారంతెంపి
విదేశి పతంగి ఎగిరేహోరులో
రాపిడి సలిపి రాలే పతంగులు
తెంపిన కన్నపేగులెన్నో..
ఉబికిన కన్నీరెంతో...

కాసుల వేటో...
దాయాదుల కుట్రో...
బోర్డరు దాటొచ్చిన మాంజా
అంగడి దాటి అవనిలకేగి
బోసినవ్వులను చిదిమేస్తుంటే...,
నుదుటి కుంకుమలు లాగేస్తుంటే

మంజా మజాలో
పండుగ జోరులో
రాలిన ప్రాణాల్ తిరిగొస్తాయా...??
రోధన బరువును దింపేస్తాయా...

(చైనా మాంజాల మూలంగా అకారణంగా అసువులు బాసిన అభాగ్యుల స్మరణలో- చైనా మంజాలను నిషేదించాలని కోరుతూ..)

కొండూరి. కోటిబాబు
హైకోర్టు అద్వకేట్,
ఎస్ పిటియు , హైదరాబాద్.



## యువకులు క్రీడలలో రాణించాలి: బిజెపి జిల్లా నాయకుడు కోర్ర నరేందర్ నాయక్


### సంస్థాన్ మండల యువకులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా: కోర్ర నరేందర్ నాయక్

### యువకులు క్రీడలలో నైపుణ్యత సాధించాలి; బిజెపి జిల్లా నాయకుడు కోర్ర నరేందర్ నాయక్

**సంస్థాన్ నారాయణపురం, జనవరి 12(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలానికి చెందిన గుజ్జ గ్రామ క్రికెట్ జట్టుకి , వావిళ్ళపల్లి గ్రామ టీమ్ కు బిజెపి జిల్లా నాయకుడు కొర్ర నరేందర్ నాయక్ టీ షర్ట్స్ స్పాన్సర్ చేయడం జరిగింది, యువకులు క్రీడలలో ఉత్తమ నైపుణ్యం ప్రదర్శించాలనే లక్ష్యం తో చిల్లాపురంలోనీ కొర్రతండలో వాలీబాల్, కబడ్డీ టోర్నమెంట్ కూడా నిర్వహిస్తున్నానని తెలిపారు,యువత చెడు దారి పట్టకుండా అన్ని రంగాలలో ముందుకు వెళ్లాలని ఆటగాళ్లకు సూచించారు, వివేకానంద స్ఫూర్తితో యువకులు, జ్ఞానవంతులుగా ఉండాలన్నారు, సంస్థాన్ నారాయణపురం మండలంలోని యువకుల ఉన్నతికి నా వంతుగా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని కోర్ర నరేందర్ తెలియజేశారు, ఈ కార్యక్రమంలో వాయిలపల్లి మాజీ ఎంపిటిసి ఆత్మూరి రాములు,ఎలిజాల శ్రీను, చాడ శ్రీను, పగిళ్ల శ్రీకాంత్, కొర్ర శంకర్,సురేందర్, కరంటోత్ రమేష్,శోభన్, పరమేశ్ పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద 164 వ జయంతి పురస్కరించుకుని ఘనంగా నేషనల్ యూత్ డే వేడుకలు....

### ప్రయత్నం చేసి ఓడిపో కానీ ప్రయత్నం చేయడంలో మాత్రం ఓడిపోకు....బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్...



శేరిలింగంపల్లి ప్రభాత సూర్య : స్వామి వివేకానంద 164 వ జయంతి సందర్భంగా మదీనాగూడ మైత్రి నగర్ కమాన్ వద్ద గల స్వామి వివేకానంద విగ్రహానికి హఫీజ్ పెట్ డివిజన్ అధ్యక్షులు జితేందర్ ,మియాపూర్ డివిజన్ అధ్యక్షుల ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ గార్ల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి శేరిలింగంపల్లి బీజేపీ నాయకులు కార్యకర్తలతో కలిసి నివాళులర్పించిన బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యువకులందరికి నేషనల్ యూత్ డే శుభాకాంక్షలు తెలిపారు, మన దేశానికి యువత అమూల్యమైన సంపద, దేశ అభివృద్ధి లో కీలక పాత్ర యువతదే అని అన్నారు,అతి చిన్న వయస్సులో 1893 లో స్వామి వివేకానంద పార్లమెంట్ ఆఫ్ వరల్డ్ రిలీజియన్స్ లో ప్రసంగించి మన దేశ సంస్కృతిని తత్వాన్ని ప్రవేశ పెట్టిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు, ఆయన మన ఉపదేశించిన వాఖ్యాలు కెరటం నాకు ఆదర్శం .. లేచి పడుతున్నందుకు కాదు పడినా కూడా లేస్తున్నందుకు, ప్రయత్నం చేసి ఓడిపో కానీ ప్రయత్నం చేయడంలో మాత్రం ఓడిపోకు, ఉక్కు సంకల్పం కలిగిన యువత, మందలో ఉండకు ..వందలో ఉండటానికి ప్రయత్నించు..ఇలాంటి గొప్ప సూక్తులు ఇప్పటికీ స్ఫూర్తి ని అందిస్తూనే ఉన్నాయన్నారు, మనమందరం ఆ యువ వయస్సు నుండి వచ్చిన వాళ్ళమే ప్రతి అడుగు ప్రణాళికాబద్ధంగా తెలివిగా ఉన్నత లక్ష్యాలను సాధించాలని కోరారు,ఈ వయస్సులో మనం ప్రశ్నించే గుణం అమర్చుకోవాలని, దేశ సామాజిక సంస్కరణలు మరియు దేశ అభివృద్ధి యువత చేతుల్లో ఉందన్నారు, దేశంలోని యువత లేకుండా మనం మార్పులు, పురోగతి సాధించలేమని ,ఏ దేశమైనా అభివృద్ధి చెందాలంటే యువతరం భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు, ఒక గోల్ ను ఎంచుకుని ఏకాగ్రతతో దానిని సాధించేవరకు ప్రయత్నిస్తూనే ఉండాలన్నారు,ఈ కార్ర్యమంలో నాయకులు నాగేశ్వర్ గౌడ్, మహేష్ యాదవ్, మాణిక్ రావు, అజిత్,గణేష్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో రజక అభ్యర్థులను గెలిపించుకుందాం: గోపి రజక

### తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి

### పార్టీలో పనిచేసే రజకులకు టిక్కెట్లు కేటాయించాలన్న జిల్లా అధ్యక్షులు వెంకటేష్

### గెలుపుకు కృషి చేయాలని కులస్తులను కోరిన రంగస్వామి



**జోగులాంబ గద్వాల జిల్లా, జనవరి 12(ప్రభాత సూర్య):** తెలంగాణ రాష్ట్రంలో రానున్న మున్సిపల్ ఎన్నికల్లో వివిధ పార్టీలలో పనిచేసే రజక నాయకులు మీమీ పార్టీల నుంచి కౌన్సిలర్లుగా పోటీ చేయాలని రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక కోరారు. జోగులాంబ గద్వాల జిల్లా ఆలంపూర్ చౌరస్తాలో ఏజీఆర్ ఫంక్షన్ హాల్లో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షులు సి. వెంకటేష్ ,సింగవరం రంగస్వామి అధ్యక్షతన సోమవారం ఏర్పాటు చేసిన ముఖ్యనాయకుల సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక , రిటైర్డ్ ఉద్యోగి సింగిరాజ్ వెంకటస్వామి , వార్డు మెంబర్ శివ నాగరాజు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మున్సిపలిటీలో వివిధ పార్టీల నుంచి పోటీ చేయబోయే రజక అభ్యర్థులను పార్టీలకు అతీతంగా గెలుపుకు కృషి చేయాలని అంతేకాకుండా ప్రచారంలో పాల్గొని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు అవగాహన కల్పిస్తూ మన ఓటు మనమే వేసుకొని మనవాళ్లనే మున్సిపల్ చైర్మన్ ను నియామకం కోసం అందరం కలసి కట్టుగా పనిచేసుకోవాలని సూచించారు. జిల్లా అధ్యక్షులు వెంకటేష్ మాట్లాడుతూ మీరు పనిచేసే పార్టీల నుంచి టికెట్ తీసుకొని పోటీ చేయాలని అలా కానీ పక్షంలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి మన సత్తా చూపించాలని సూచించారు. రంగస్వామి మాట్లాడుతూ వార్డులో ఇద్దరు రజక అభ్యర్థులు పోటీలో ఉంటే ఒకరు తప్పుకొని పోటీ చేసే రజక అభ్యర్థికి కులస్తులంత అండదండగా ఉండి ప్రచారంలో పాల్గొని గెలుపుకు కృషి చేయాలని వారన్నారు. ముఖ్యనాయకుల సమావేశానికి ఉద్దండపూరం అధ్యక్షులు మద్దిలేటి,భీమవరం శ్రీనివాసులు , షాబాద్ నారాయణ , కృష్ణ , గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 12:** యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని క్రీడలు దేహదారుడ్డానికి మానసిక శారీరక మనోధై ర్యాన్ని పెంచేందుకు ఎంతగానో ఉపయోగ పడుతుందని, అదేవిధంగా క్రీడాకారుని ఆత్మవి శ్వాసం పెంపొందుతుందని 5వ.వార్డు సభ్యులు అబ్దుల్లా అన్నారు. మండల కేంద్రమైన హత్నూర గ్రామంలో స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో తలపెట్టిన సీజన్ సిక్స్ క్రికెట్ క్రీడా పోటీలు అట్టహాసంగా ప్రారంభమైన శుభసందర్భంగా సోమవారంనాడు హత్నూర రైజర్ టీం క్రీడా సభ్యులకు టీషర్ట్స్ లు అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా వార్డు సభ్యులు అబ్దుల్లా మాట్లాడుతూ.యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రీడలపై మక్కువ చూపెట్టాలన్నారు.గ్రామీణ స్థాయి నుండి జాతీయ స్థాయికి ఎదగడానికి క్రీడలను వేదికగా చేసుకోవాలని క్రీడాకారులకు సూచించారు.,క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని తెలిపారు. దేశభవిష్యత్ యువత చేతుల్లో ఉందని.యువత చెడు వ్యసనాలకు అలవాటుపడి తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు.క్రికెట్ క్రీడా పోటీల్లో అధ్భుతంగా తలపడి గెలుపొందే దిశగా క్రీడాకారులు ముందుకు సాగాలని.మన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని యువతను కోరారు.పార్టీలకు అతీతంగా కుల మతాలకు అతీతంగా హత్నూర గ్రామ క్రీడాకారులకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.ఈ కార్య క్రమంలో.వివిధ పార్టీల నాయకులు గ్రామ పెద్దలు యువకులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నరు.

## అటవీ, బంజారా భూమిలో అక్రమ, తవ్వకాలు జరిపిన వారిపై చర్యలు తీసుకోవాలి – ఉబ్బని రాజు

**నల్గొండ ప్రభాత సూర్య :** నల్గొండ కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో భాగంగా సోమవారం పెరిందేవి గూడెం నివాసం బొల్లెపల్లి మండలం కట్టంగూరు గ్రామ నివాసి ఉబ్బని రాజు కలెక్టర్ కు వినతి పత్రం అందజేసి మాట్లాడారు. బొల్లెపల్లి ఎస్ఎల్బీసీ కాలువ నుండి పెరిందేవి గూడెం నరసన్న చెరువు వరకు ఉన్న అటవీ , బంజారా భూములు సర్వేనెంబర్ 317, 318, 280.,లో ఉన్న దాదాపు110 ఎకరాల భూమిలో పెద్ద ఎత్తున మైనింగ్ మాఫియా జరిగిందని ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా మైనింగ్ తవ్వకాలు జరిగాయని రాత్రి సమయాలలో గుర్తు తెలియని వ్యక్తులు జెసిబి యంత్రాల ద్వారా 20 అడుగుల లోతులో తవ్వి పర్యావరణాన్ని, జంతువు సమతుల్యతను దెబ్బతీశారు. కావున దీనిపై కలెక్టర్ సమగ్రంగా విచారించి బాధితులపై చట్టపరమైన చర్యలు తీసుకోగలరని కోరారు.



## గృహ జ్యోతి కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి




**సంస్థాన్ నారాయణపురం, జనవరి 12(ప్రభాత సూర్య):** సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సుమారుగా 1500 కుటుంబాలకు ఉచిత విద్యుత్ సౌకర్యం అందుతున్నందుకు సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఇంకనూ గృహ జ్యోతి పథకంలో భాగస్వాములు కానీ నిరుపేదలైనటువంటి లబ్ధిదారులను గుర్తించి త్వరలోనే వారికి న్యాయం చేస్తామని అన్నారు. ఇటువంటి సమస్య ఉన్నత అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి న్యాయం చేసేంతవరకు కృషి చేస్తామని అన్నారు. గృహ జ్యోతి పథకం పేదల జీవితాల్లో వెలుగులు నింపిందని అన్నారు.. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు ఏడి,ఏఈ, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ముద్దంగుల నరసింహ, మాజీ సర్పంచ్ బానోతు కిషన్, వార్డ్ మెంబర్ బల్గురి శివ, చిలుకూరు శీను, పున్నం యాదగిరి, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, బల్గూరి నవీన్ తదితరులు పాల్గొన్నారు

## శిల్పారామంలో ప్రారంభమైన సంక్రాంతి సంబరాలు....



**మాదాపూర్ ప్రభాత సూర్య :** శిల్పారామం మాదాపూర్ సంక్రాంతి సంబరాలు ఈరోజు ప్రారంభమవుతున్నాయి. గంగిరెద్దులు, హరిదాసుల, బుడబుక్కల, జంగమదేవరులు పిట్టలదొర మొదలైన జానపద కళాకారులూ సందర్శకులకు నాలుగు రోజులు అందుబాటులో ఉంటారు. ప్రతి రోజు సాంస్కృతిక కార్యక్రమాలు సాయంత్రం యంపీ థియేటర్ లో ఏర్పాటు చేయడం జరిగాయి . 13వ్త్ర జనవరి రోజున శ్రీ కళాకృష్ణ బృందం "స్వర నర్తనం", 14వ్త్ర జనవరి రోజున బోగి పండుగ పురస్కరించుకొని పదకొండు సంవత్సలు లోపు చిన్న పిల్లలకి "బోగి పళ్ళ " ఉత్సవం నిర్వహించడం జరుగుతుంది. ఆసక్తి గల వారు పిల్లలను తీసుకొచ్చి బోగి పళ్ళ ఉత్సవం లో పాల్గొనవచ్చు . శ్రీమతి తాడేపల్లి సుబ్బలక్ష్మి బృందం భోగి , సంక్రాంతి పాటలు ఆలపిస్తారు, శ్రీమతి రేణుక ప్రభాకర్ బృందం "గోదా కళ్యాణం" నృత్య రూపకం, "పాతాళ భైరవి" సురభి నాటకం, 15వ్త్ర జనవరి రోజున కుమారి ఆశ్రిత షిండే బృందం "గోదా కళ్యాణం" శ్రీ ఒగ్గు ప్రవీణ్ బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన, 16వ్త్ర జనవరి రోజున శ్రీమతి గౌతమీ బృందం "గోదా కళ్యాణం" నృత్య రూపకం ప్రదర్శనలు ఏర్పాటు చేయడం జరిగాయి. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా సోమవారం ఆస్ట్రేలియా నుండి విచ్చేసిన భరతనాట్య కళాకారిణి కుమారి సిమ్రాన్ నాగరాజ నృత్య ప్రదర్శన మరియు బెంగళూరు నుండి విచ్చేసిన విద్వాన్ డాక్టర్ సాగర్ బృందం భరతనాట్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. పుష్పాంజలి, నారాయణతేయ్ నమో నమో, బ్రహ్మమొక్కటే, శ్రీరామ నీ నామ , వేంకటాచల నిలయే , తిరుప్పావై, మొదలైన అంశాలను ప్రదర్శించి మెప్పించారు.

## యువకాంగ్రెస్ కార్యవర్గ సమావేశం నిర్వహణ....



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** శేరిలింగంపల్లి యువకాంగ్రెస్ కార్యవర్గ సమావేశం నిర్వహణ శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని 106వ డివిజన్ యువకాంగ్రెస్ కార్యవర్గ సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో యువకాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. సమావేశంలో పార్టీ బలోపేతం, సభ్యత్వ విస్తరణ, యువత సమస్యలు, స్థానిక ప్రజలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలపై నాయకులు చర్చించారు. యువతను రాజకీయాల్లో చురుకుగా పాల్గొనాలని, ప్రజల సమస్యలు తెలుసుకొని పార్టీ ఆలోచనలు ఇంటింటికి చేరేలా కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, రాబోయే కార్యక్రమాలపై కూడా సమావేశంలో వివరమైన చర్చ జరిగింది. కార్యక్రమం ముగింపులో నాయకులు ఐక్యతతో పనిచేస్తామని, యువత శక్తిని ప్రజాసేవకు వినియోగించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమం లో బడే సంజయ్ రంగారెడ్డి డిస్ట్రిక్ట్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్,శేరిలింగంపల్లి ఇంచార్జి , జకేర్,అసెంబ్లీ ప్రెసిడెంట్ , మోసిన్ డిస్ట్రిక్ట్ వైస్ ప్రెసిడెంట్ , కే. మహేందర్ డివిజన్ ప్రెసిడెంట్, తదితరులు పాలుగోన్నారు.

# ముగ్గుల పోటీ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి ప్రభాత సూర్య : సంక్రాంతి సంబరాలలో భాగంగా శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో రాజీవ్ గృహకల్పలోని జిహెచ్ఎంసి మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ , రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్ , రాగం జాగృతి యాదవ్ విచ్చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు చుట్టుపక్కన ప్రాంత మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎంతో ఉత్సాహంతో రంగురంగుల ముగ్గులు వేసి సంక్రాంతి పండుగ వైభవాన్ని మరింత పెంచారు. ఈ సందర్భంగా ఆకర్షణీయంగా ముగ్గులు వేసిన మొదటి ముగ్గురు విజేతలు కృష్ణవేణి, మాధురి, పరమేశ్వరి లను కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తరపున నగదు బహుమతులు అందజేయడం జరిగింది. అలాగే పోటీలో పాల్గొన్న ప్రతి మహిళకు కన్సలేషన్ బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గారు మాట్లాడుతూ... సంక్రాంతి సంబరాలను ప్రజలతో కలిసి ఘనంగా నిర్వహించాలనే ఉద్దేశంతో ఈ ముగ్గుల పోటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముగ్గులు మన సంస్కృతికి మరియు కళాత్మకతకు ప్రతిరూపాలు ఇంటి ముందు ముగ్గు వేయడం లక్ష్మీదేవికి ఆహ్వానం పలకడమేనని మన నమ్మకం అని అన్నారు. మహిళలు తమలోని నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి ముగ్గుల పోటీలు ఒక గొప్ప వేదిక చుక్కల ముగ్గులు గీత ముగ్గులు మరియు రంగురంగుల రంగవల్లులతో నేలంతా కళాఖండంగా మారుతుందన్నారు. కాలనీ వాసులందరూ కలిసి ఈ పోటీలలో పాల్గొనడం వల్ల సామాజిక సంబంధాలు బలపడతాయని అన్నారు. సాంప్రదాయాలు ఉట్టిపడేలా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి మహిళకు, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులకు, కాలనీవాసులకు పోటీ నిర్వాహకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, వార్డు మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు, శారదా విద్యానికేతన్ ప్రిన్సిపల్ రోజీ, జడ్జెస్ తరుణం, సురేఖ, జబర్దస్త్ టీం వినోద్, సందయ్య నగర్ కాలనీ ప్రెసిడెంట్ బస్వరాజ్, మోహన్, సోనీ, శ్రేయ, తన్వి, స్వప్న మహిళా నాయకురాళ్లు చంద్రకళ, సౌజన్య, తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.






# ఇందిరానగర్ రంగవల్లుల పోటీలలో యువతలు పాల్గొనడశీ అభినందనయం

## ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**భువనగిరి, జనవరి 12(ప్రభాత సూర్య):** భువనగిరి పట్టణ 23వ వార్డు ఇందిరానగర్ అరుంధతి యూత్ కమిటీ హాల్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా స్థానిక మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని మహిళలు వేసిన ముగ్గులు అన్నిటిని పరిశీలించి ప్రకృతి ప్రతిబింబించే విధంగా చూడచక్కగా ముగ్గులు వేశారని అభినందించడం జరిగింది. ఈసందర్భంగా మాట్లాడుతూ రైతులు ఆరుకాలం శ్రమించి పండించిన పంటను ఇంటికి దాన్యం తీసుకొని వచ్చి సంక్రాంతి పండుగ సందర్భంగా ఇంటి ముందట వేసిన ముగ్గులలో నవధాన్యాలు పండ్లు వేసి గొబ్బెమ్మలు పెట్టి పూజలు నిర్వహించడం మన ఆనవాయితీగా మన పెద్దలు మనకు అందించిన సంస్కృతులు సాంప్రదాయాలు పద్ధతులను భావితరాలకు తెలియజేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఏకార్యక్రమం నిర్వహించిన మొట్టమొదటిగా మహిళలతోనే మహిళలకు లబ్ధి చెందే విధంగా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్వహిస్తుందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ప్రతి ఇంటికి 200 ఉచిత యూనిట్ల విద్యుత్ 500 రూపాయలకే వంట ఇంటి గ్యాస్ సిలిండర్ మహిళలకు వడ్డీ లేని రుణాలు దసరా పండుగ సందర్భంగా నాణ్యత కలిగిన చీరల పంపిణీ గత పది సంవత్సరాల నుండి గత పాలకులు వివాహం చేసుకున్న దంపతులకు రేషన్ కార్డు ఇవ్వకపోవడం వల్ల అనేక సంక్షేమ పథకాలు ఎంతోమంది దూరమయ్యారని మన ప్రభుత్వం చెప్పిన మాట ప్రకారం నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం రేషన్ కార్డులో నూతనంగా పేర్ల నమోదు కార్యక్రమం అనేక సంక్షేమ కార్యక్రమాలు మహిళల కోసం ఈ ప్రభుత్వం చేస్తుందని అన్నారు ముగ్గుల పోటీలలో పాల్గొన్న మహిళలు అందరినీ అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేస్ చిస్తీ పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు బట్టు రామచంద్రయ్య కూర వెంకటేష్ పిట్టల బాలరాజ్ రవీందర్ వార్డు నాయకులు బర్రె ప్రభాకర్ గోపే బాబు నరేందర్ తోట మహేందర్ బుచ్చల అనిల్ సంపత్ దండు నరేష్ భూషపాక రవికుమార్ బర్రె క్రాంతి బాబు గోపే రాజు పోచయ్య మాటూరి బిక్షపతి మహిళలు తదితరులు పాల్గొనడం జరిగింది. ముగ్గుల పోటీలో మొత్తం 67 మంది పాల్గొనగా ప్రథమ బహుమతి వద్దిగళ్ల చిట్టి ప్రసాద్,ద్వితీయ బహుమతి గోలి స్వాతి, తృతీయ బహుమతి జల్లం సౌమ్య అందజేయడం జరిగింది.



# ఘనంగా స్వామి వివేకానంద జయంతి

**సంస్థాన్ నారాయణపురం, జనవరి 12(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని, స్వామి వివేకానంద 164వ జయంతి పురస్కరించుకొని, విగ్రహానికి పూలమాలలు వేసి, పండ్లు పంపిణీ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రాపర్తి వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ.. నారాయణపురం లోని యువత, గంజాయి, డ్రగ్స్, మద్యం, విపరీతంగా సేవించి, ఆన్ లైన్ గేమ్ ద్వారా విచ్చలవిడిగా ఆడటం వల్ల, వారి ఆరోగ్యంపై దుష్ప్రభావం చూపుతుంది. తక్షణమే మద్యం మత్తు నుండి మన నారాయణపురం గ్రామ యువతని కాపాడుకోవాలని కోరుకుంటున్నాను, అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సూరపల్లి వెంకటేశం, కార్యదర్శి గొల్లూరి యాదగిరి సాగర్, మాజీ అధ్యక్షులు రాసాల యాదయ్య సాగర్, మాజీ ప్రధాన కార్యదర్శి వంగరి రఘు, యువ కేంద్ర సీనియర్ సభ్యులు గొల్లూరి గణేష్ సాగర్, సూరపల్లి శివాజీ, సంగిశెట్టి లక్ష్మీనారాయణ, బల్లెం రామస్వామి,స్థానిక సర్పంచ్, ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, మాజీ ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి,అల్లం దేవి చెరువు సర్పంచ్,సుర్వి సౌజన్య రాజు గౌడ్, చిమిరియాల సర్పంచ్,ఉప్పల రమేష్ గౌడ్,గుజ్జ గ్రామ ఉప సర్పంచ్ వెలిజాల శ్రీను, సర్వేల్ మాజీ ఉపసర్పంచ్, బూస శ్రీను, నందగిరి జగత్ కుమార్ గౌడ్, బిజెపి జిల్లా నాయకులు, దాసోజు వెంకటాచారి,సుర్వి కుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# యువత స్వామి వివేకానంద స్ఫూర్తితో ముందుకెళ్లాలి

## పీఏసీ చైర్మన్, శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

**కూకట్ పల్లి, జనవరి 12 (ప్రభాత సూర్య) :** స్వామి వివేకానంద జయంతి వేడుకలు శేరిలింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ కాలనీ మెయిన్ రోడ్ లో స్వామి వివేకానంద విగ్రహం దగ్గర జయంతి వేడుకలకు పీఏసీ చైర్మన్, శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పాల్గొని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ స్వామి వివేకానందుని యువత ఆదర్శంగా తీసుకొని మంచి మార్గంలో నడవాలని, స్వామి వివేకానంద స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ సీనియర్ నాయకులు చంద్రకాంతరావు, సంజీవరెడ్డి పాల్గొని వివేకానందునికి పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి, జి ప్రసాద్, మల్లయ్య, విద్యా కల్పన, ఏకాంత గౌడ్, శ్రీధర్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# జోనల్ కార్యాలయంలో సమీక్ష సమావేశం...

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** శానిటేషన్ రివ్యూ మీటింగ్ శేరిలింగంపలి జోన్ మీటింగ్ హల్ లో జోనల్ కమిషనర్ హేమంత్ ఐఏఎస్ అధ్యక్షతన జరిగింది. ప్రధాన రహదారులతో పాటు కాలనీలలో అంతర్గత రహదారులు సైతం పరిశుభ్రతకు నెలవుగా నిలవాలని శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ హేమంత్ ఐఏఎస్ పేర్కొన్నారు. ముక్కు మూసుకోవాల్సిన పరిస్థితుల నుంచి ముక్కున వేలేసుకునేంత శుభ్రంగా అందంగా రహదారులను తీర్చిదిద్దాలని ఇందుకు క్షేత్రస్థాయిలో చేపట్టే పారిశుద్ధ్య చర్యలే అత్యంత ప్రధానమన్నారు. శేరిలింగంపల్లి జోన్ పరిధిలో ప్రధానంగా పరిశుభ్రత చర్యలను ఏలా చేయాలో సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటీ పరిశ్రమలకు శేరిలింగంపల్లి జోన్ వేదికగా ఉన్నందున ఆ స్థాయిలోనే రహదారుల నిర్వహణ జరగాలని, క్షేత్రస్థాయి సిబ్బంది చేపట్టే చర్యలే ఇందుకు ప్రధానమన్నారు. స్వీపింగ్ అనంతరం వెంటనే చెత్త కుప్పలు తొలగించాలని, ఫ్లై ఓవర్లపై మట్టి ఇసుక ఇతర వ్యర్థాలు లేకుండా పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని జడ్సీ ఆదేశించారు. డీసీ స్థాయి నుంచి కింది స్థాయి వరకు అధికారులు క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య పనులను పకడ్బందీగా పర్యవేక్షించాలని, లోటు పాట్లను సవరించుకుంటూ చక్కని పరిసరాలు నెలకొనేలా చూడాలన్నారు. ప్రతి షాపు మరియు కమర్షియల్ ఏరియా దుకాణాలలో డస్ట్ బిన్ ఏర్పాటు చేయాలి దానికి గాను ఈ నెల 15 తారీకు ఆఖరి రోజు గా పరిగణించారు. లేనిచో పెనాల్టీ పడుతుంది అని ప్రతి దుకాణం కి తెలియచేయమని చెప్పారు. ఈ సమావేశంలో ఆల్ డిప్యూటీ కమిషనరులు, ప్రశాంతి, శశిరేఖ, సురేష్, కృష్ణ, ప్రదీప్ ఆల్ డీ.ఈ. ఎస్ డబుల్యూ ఎమ్ ఎస్ , ఎస్ఆర్,పీ,ఎస్ ఎఫ్ ఏ ఎస్ రాంకీ సిబ్బంది ఉన్నారు.

# పిజిఆర్ సేవలు చిరస్మరణీయం....

## ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

**కూకట్ పల్లి, జనవరి 12 (ప్రభాత సూర్య) :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దివంగత నేత పి జనార్ధన్ రెడ్డి సేవలు చిరస్మరణీయమని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరకుపూడి గాంధీ అన్నారు. సోమవారం పిజిఆర్ జయంతిని పురస్కరించుకొని కూకట్ పల్లి డివిజన్ అస్బస్టస్ కాలనీ పాపిరెడ్డి నగర్ రోడ్ నెం.13,14 బ్లాక్.. సి లోని పీజేఆర్ విగ్రహం వద్ద పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే గాంధీ హాజరై విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడుతూ కేకును కట్ చేసి పిజిఆర్ ఆశయాలను కొనసాగించాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయినేని చంద్రకాంత్ రావు, ఏకాంత్ గౌడ్, అస్బెస్టార్స్ కాలనీ అధ్యక్షుడు నరేష్ ముదిరాజ్ తో పాటుగా జిల్లా గణేష్, పీజేఆర్ అభిమానులు, నేతలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్తు యువత చేతిలోనే ఉంది

## వివకానంద 164 వ జయంతి సందర్భంగా వివేకానంద విగ్రహావిష్కరించిన శ్రీశ్రీశ్రీ శంకరానంద స్వామి



**కొట్టాల, జనవరి 12( ప్రభాత సూర్య ):** కొట్టాల గ్రామంలో స్వామి వివకానంద ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 164 వ వివేకానంద జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి... ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ అన్నపూర్ణేశ్వరి నిత్య అన్నప్రసాద సేవ ఆశ్రమ ట్రస్ట్ వ్యవస్థాపకులు శ్రీశ్రీశ్రీ శంకరానంద స్వామి హాజరై మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతిలోనే ఉందనీ , యువత స్వామి వివేకానంద చెప్పిన విషయాలను ఆచరించి దేశోద్ధారన కై నడుం బిగించాలని కోరారు, ఈ సందర్భంగా సర్పంచ్ కలెట్ల లింగయ్య మాట్లాడుతూ స్వామి వివేకానంద చెప్పిన విషయాలను ప్రతీ యువత అర్థం చేసుకొని ముందుకెళ్లాలని తెలపడం జరిగింది.. జయంతి ఉత్సవాల సందర్భంగా నామాపురం ప్రభుత్వ పాఠశాలలో వెళ్లే నామపురం కొట్టాల ఇందుర్తి మేటి చందాపురం విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాసం , నృత్యం, రంగోలి ,చైర్ గేమ్ లో నిర్వహించి గెలుపొందిన వారికి ముఖ్య అతిథి, ప్రజా ప్రతినిధులచే బహుమానాలు మరియు స్వామి వివేకానంద జీవిత సందేశం బుక్కులు అందజేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మేతరి యాదయ్య, మాజీ సర్పంచ్ గంట కృష్ణ, కొట్టాల ఉపసర్పంచ్ జనగాం నరసమ్మ,వార్డు నెంబర్ కొలుగూరి ప్రవీణ్, ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి కన్వీనర్ కంచుకట్ల సుభాష్ , నామాపురం సర్పంచ్ భీమనపల్లి రాములు, మేటి చందాపురం సర్పంచ్ పాదం రవి, ఉపసర్పంచ్ వేణుగోపాల్ రెడ్డి కొట్టాల వివేకానంద ఉత్సవ కమిటీ సభ్యులు కల్లెట్ల యాదయ్య, కల్లెట్ల అరుణ్ సాగర్,కొలుగూరి ప్రశాంత్, గంట శ్రీను,గంట రవి, కక్కునూరి మనోహర్, కల్లెట్ల అంజన్ కుమార్, కొలుగూరి కరుణాకర్, కల్లెట్ల శివశంకర్, కొలుగూరి మురళి, కొలుగూరి సంతోష్, నేర్లకంటి శివకుమార్, గంట బన్నీ,కక్కునూరి మినేష్,కక్కునూరి రాకేష్, కల్లెట్ల చందు,గంట వెంకటేష్ ,ఉబ్బు శ్రీకాంత్ ,పాఠశాల ఉపాధ్యాయులు పురుషోత్తం రాజు, రామకృష్ణ గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ జయంతి ఉత్సవానికి సహస్ర వేదిక్ సేవా సమితి మిత్రులైన పగిడిమర్రి కార్తీక్, మేకని రాఘవేంద్ర, కాజన శ్రీనాథ్,ఏలే వెంకటేష్, బొడిగ వెంకటేష్, పుత్తూరు వినోద్ లు కలిసి 6000 రూపాయలు కాంట్రిబ్యూషన్ చేయడం జరిగింది




## పేదల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న ప్రభుతవాన్ని గద్దె దించుతాం

### రామిడి వెంకట్ రెడ్డి మేడ్చల్ జిల్లా జాగృతి అధ్యక్షులు

**కూకట్ పల్లి, జనవరి 12 (ప్రభాత సూర్య) :** గత నెలలో మేడ్చల్ లో జనం బాట లో భాగంగా పర్యటించిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేద ప్రజలకు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లో జరుగుతున్న అన్యాయం పై గళం విప్పారు. పేదలకు కనీసం పెన్షన్లు, డబల్ బెడ్ రూమ్ ఇల్లను కేటాయించక పోవడం చాలా బాధాకరం. నాలుగు రోజులు మేడ్చల్ లో పర్యటించిన నేను ఏ నియోజకవర్గంలోనైనా ఎలాంటి అభివృద్ధి జరగపోవడం గమనార్హం. ఎందుకు ఇలాంటి చేతకాని హామీలు పేద ప్రజలకు చెప్పి వారి ఓట్లు దండుకుంటారు. నాకు ఎంతో మంది పేద ప్రజలు ఇక్కడ నివసిస్తున్నటువంటి వారు వినతి పత్రాలు అందజేశారు. ఆ విషయంపై వారి గోడును మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ లో పత్రాలను సమర్పిస్తారని అన్నారు. అలాగే మేడ్చల్ జిల్లా జాగృతి అధ్యక్షులు రామిడి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ జనం బాటలో ఉన్నపుడు మేము తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు మేము ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటాం అని చెప్పామని, ఈ యొక్క పేద ప్రజలు ఎవరైతే పెన్షన్ రాణి వారు, డబల్ బెడ్ రూమ్ ఇల్లు రాణి వారి వినతి పత్రాలను జోడించి మా వినతి గా కలెక్టర్ మను చౌదరి కలిసి వారికీ వినతి పత్రం సమర్పించామని అన్నారు. వారు సానుకూలంగా స్పందించి మీ యొక్క వినతి మాకు ఎంత తొరగా వీలైనంత వరకు మేము ప్రయత్నిస్తాము అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో జాగృతి యూత్ అధ్యక్షులు కోటేశ్వరరావు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంగం పటేల్స్ ఐటి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా డెగల సతీష్ నియామకం



**కూకట్ పల్లి, జనవరి 12 (ప్రభాత సూర్య) :** మున్నూరు కాపు సంగం పటేల్స్ ఐటీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా డెగల సతీష్‌ను నియమిస్తూ, పటేల్స్ సంగం రాష్ట్ర అధ్యక్షులు డా. కొండ దేవయ్య పటేల్, సీనియర్ నాయకులు కొత్త లక్ష్మణ్ పటేల్‌లు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డెగల సతీష్ మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా ఐటీ రంగంలో వివిధ హోదాల్లో పనిచేస్తూ విశేష అనుభవాన్ని సంపాదించానని తెలిపారు. ప్రస్తుతం మున్నూరు కాపు సమాజానికి చెందిన అనేక మంది యువత ఐటీ ప్రొఫెషనల్స్‌గా దేశ విదేశాల్లో స్థిరపడుతున్నారని, వారందరినీ ఒక వేదికపైకి తీసుకొచ్చి సమన్వయం చేయడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. త్వరలో ఐటీ రంగంలో పనిచేస్తున్న మున్నూరు కాపు ప్రొఫెషనల్స్‌తో రాష్ట్రస్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అలాగే ఇంజినీరింగ్ పూర్తి చేసిన యువతకు ఐటీ ఉద్యోగాలపై అవగాహన కల్పించేలా శిక్షణా కార్యక్రమాలు, కెరీర్ గైడెన్స్ సెషన్లు నిర్వహిస్తామని తెలిపారు. ఐటీ రంగంలో అవకాశాలు, స్కిల్ డెవలప్‌మెంట్ ప్రత్యేక దృష్టి సారిస్తామని అన్నారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు డా. కొండ దేవయ్య పటేల్‌కు, సహకరించిన జీఎంఏ కన్వీనర్ సంగని, రజినీకాంత్ పటేల్‌కు, కొత్త లక్ష్మణ్ పటేల్‌కు డెగల సతీష్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంగం నాయకులు, ఐటీ విభాగ ప్రతినిధులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని డెగల సతీష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు - టి పి యు ఎస్




**నల్గొండ ప్రభాత సూర్య :** నల్గొండ జిల్లా కేంద్రం బోయవాడ ఎస్బిఆర్ ఫంక్షన్ హాల్ లో సోమవారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు బత్తిని భాస్కర్ గౌడ్,, ప్రధాన కార్యదర్శి రేణికుంట్ల రాజశేఖర్ లు ఏర్పాటుచేసిన స్వామి వివేకానంద జయంతి ఉత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డి.ఎస్.పి శివరాం రెడ్డి, అన్నదానం సుబ్రహ్మణ్యం, చొల్లేటి ప్రభాకర్ మాజీ ఐఏఎస్, పిల్లి రామరాజు లు పాల్గొని మాట్లాడారు. చికాకు ప్రసంగం 1893 విశ్వ వీర మహాసభలో వివేకనందుడు ప్రసంగించారు, హిందూ మతం ఇతర మతాల కంటే గొప్పదని వివేకనందుడు భావించారు రామకృష్ణ మఠాన్ని స్థాపించి ఎంతోమందికి ఇథోపదేశం చేశారు. జీవితంలో యువతి యువకులు మంచి క్రమశిక్షణగా అత్యున్నతమైన ఆదర్శాన్ని కలిగి ఉండాలని ధైర్యంగా ఉండి ఈర్ష్యను, స్వార్థాన్ని, వదిలేయాలని తెలిపారు. ఈనాటి విద్యార్థిని, విద్యార్థులు నిద్ర, కోపం, భయం, అలసట, సోమరితనం, పని వాయిదా దూరం చేసినట్లయితే జీవితంలో అత్యున్నత ఉన్నత స్థానం ఎదుగుతారని మాట్లాడారు. అనంతరం విద్యార్థులు భారతీయ నృత్యాలు కూచిపూడి, భరతనాట్యం చేసి ప్రత్యేక ఆకర్షితులుగా నిలిచారు ఈ కార్యక్రమంలో అలుగుబెల్లి పాపిరెడ్డి, ఇరుగు శ్రీరామ్, నర్సిరెడ్డి, బుర్రి గోపాల్ రెడ్డి, గార్లపాటి వెంకటయ్య, అంజిరెడ్డి, వెంకట్ రెడ్డి, సంతోష్, కిషన్ ప్రసాద్, మారయ్య, శ్రీనివాస్, రామ్ రెడ్డి ఉపాధ్యాయ, ఉపాధ్యాయునులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## కైతలాపూర్ లో ఘనంగా ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు

**కూకట్ పల్లి, జనవరి 12 (ప్రభాత సూర్య) :** కైతలాపూర్ సేవాలాల్ కమ్యూనిటీ హాల్లో రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ జిట్టా రమ్యకృష్ణ, సునీల్ యాదవ్ ఆధ్వర్యంలో ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ జన్మదిన సందర్భంగా వసుంధర హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్, స్వామి వివేకానంద జయంతి, స్వర్గీయు పిజెఆర్ జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ టి పి సి సి వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్, జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జ్ రోషిని జష్వాల్, తెలంగాణ రాష్ట్రరాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివ చరణ్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి స్పోక్స్ పర్సన్ సత్యం శ్రీరంగం, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సతీష్ రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, యూత్ కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రెటరీ చంద్రిక, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తుమ్ వేణు, కర్క పెంటయ్య, ప్రతాప రెడ్డి, తూము వినయ్, శేఖర్ గౌడ్, కృష్ణా రాజ్ పుత్, సేవాలాల్ తాండ అధ్యక్షులు శంకర్, కృష్ణ, కిషన్, భరత్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జిట్టా సుశీల్ కుమార్ యాదవ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సలీం, కుకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శాంతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు



**చౌటుప్పల్.జనవరి 12.ప్రభాత సూర్య :** చౌటుప్పల్ మండలం, కొయ్యలగూడెం గ్రామంలో శాంతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 163 వ జయంతి ఉత్సవాలను అధ్యక్షులు నామని నరేష్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ నేటి యువత స్వామి వివేకానంద జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడ పోటీలలో గెలుపొందిన యువకులకు వారి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కైరం కొండ స్వప్న అశోక్, ఉప సర్పంచ్ జెల్లా పవన్, శాంతి యూత్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు వద్దేపల్లి ప్రకాష్, రవ్వ సంతోష్, పొట్టబత్తిని వాసుదేవ్, మాచర్ల సంతోష్,కర్నాటి శ్రీనివాస్ గౌడ్, గ్రామ వార్డ్ మెంబర్స్ పి సుజాత,కే గౌతమ్,పి సంజీవ్, ఏ వరలక్ష్మి,ఆర్ ఉపేందర్, ఎం నాగభూషణం, వై మంగమ్మ,వి శ్రీలత,



జి అశోక్, గడ్డం నరసింహ, మాచర్ల కృష్ణ, కైరంకొండ అశోక్,గుర్రం వెంకటేశం, జెల్లా పాండు,చిలువేరు రామశంకర్,చిలువేరు గడ్డం జయశంకర్,కమిటీ సభ్యులు వర్కాల శ్రవణ్, అల్మాస్ పేట గౌతమ్, వర్కాల ప్రదీప్, రాపోలు సోమశేఖర్,పిల్లలమర్రి సాయికుమార్, వినుకొండ విజయ్,వర్కాల సాయికుమార్,జాలూరు వినోద్,గుర్రం విక్రమ్,పుట్ట రాజేష్,గుర్రం లక్ష్మి నాథ్, సూర్య పెల్లి సుధాకర్, దువ్వాళ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## పిజిఆర్ సేవలు చిరస్మరణీయం.... ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

**కూకట్ పల్లి, జనవరి 12 (ప్రభాత సూర్య) :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దివంగత నేత పి జనార్ధన్ రెడ్డి సేవలు చిరస్మరణీయమని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరకుపూడి గాంధీ అన్నారు. సోమవారం పిజిఆర్ జయంతిని పురస్కరించుకొని కూకట్ పల్లి డివిజన్ అస్బుస్టస్ కాలనీ పాపిరెడ్డి నగర్ రోడ్ నెం.13,14 బ్లాక్.. సి లోని పీజేఆర్ విగ్రహం వద్ద పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే గాంధీ హాజరై విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడుతూ కేకును కట్ చేసి పిజిఆర్ ఆశయాలను కొనసాగించాలని సూచించారు. కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయినేని చంద్ర కాంత్ రావు, ఏకాంత్ గౌడ్, అస్బెస్టార్స్ కాలనీ అధ్యక్షుడు నరేష్ ముదిరాజ్ తో పాటుగా జిల్లా గణేష్, పీజేఆర్ అభిమాను లు, నేతలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## డీవైఎఫ్ఐ,ఐద్వా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు...

**మాడ్గులపల్లి /ప్రభాత సూర్య:** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొనిడీవైఎఫ్ఐ, ఐద్వా ఆధ్వర్యంలో మండలం లోని ఆగామోత్కూర్ గ్రామం లో డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులుపతాని.శ్రీనుఆధ్వర్యం లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీలలో మహిళలు ఉత్సాహంగా పాల్గొని సృజనాత్మకతతో అందమైన ముగ్గులు వేయడం జరిగింది ఈ సందర్భంగా ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి,మాజీ వైస్ ఎంపీపీ పాదూరు గోవర్ధన మాట్లాడుతూ మహిళల లో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీయడంలో ముగ్గుల పోటీలు ఎంతో దోహదపడతాయన్నారు. గ్రామంలో ముగ్గుల పోటీలు నిర్వహణకు సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.ప్రథమ బహుమతి బొమ్మకంటి ఐశ్వర్య,ద్వితీయ బహుమతి అండెం మౌనిక,తృతీయ బహుమతి ఎల్లుట్ల యామిని గెలుపొందారు.ఈ ముగ్గుల పోటీకి సహకరించిన దాతలు ప్రథమ బహుమతి స్థానిక సర్పంచ్ అండెం రేణుక యాదయ్య,ద్వితీయ బహుమతి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు భూపతి ఊషయ్య,ప్రత్యేక బహుమతుల పీపుల్స్ ఫస్ట్ ఎయిడ్ సెంటర్, మణికంఠ మెడికల్,జనరల్ స్టోర్స్ తరుపున అందజేసి డా.లక్ష్మయ్య పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





## ఆలంకాటు యోగం పెట్టె కట్టి



**ఖమ్మం( సూర్య ప్రతినిధి ):** ఆలంకాడ్ యోగం ట్రస్ట్ పాట్రన్ మెంబర్ మరియు ఏబిఏపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ టి.వి. పుల్లంరాజు మాట్లాడుతూ చారిత్రాత్మకమైన ఆలంకాటు యోగం పెట్టె తుళ్ళల్ ఉత్సవం ఎరుమేలిలో అత్యంత వైభవంగా మరియు రంగురంగుల వేడుకలతో నిర్వహించబడింది. ఆకాశంలో వెండి నక్షత్రాన్ని దర్శించుకుని వృత్తాకారంలో ఎగురుతున్న కృష్ణ గరుడ పక్షికి నమస్కరించిన అనంతరం ఆలంకాటు యోగం పెట్టెను కట్టేందుకు భక్తులు బయలుదేరారు.శబరిమల స్వామి భక్తజన సంఘం మరియు ఆలంకాడ్ యోగం ట్రస్ట్ సంయుక్తంగా నిర్వహించిన ఈ ఆలంకాటు యోగం పెట్టె తుళ్ళల్ ఎరుమేలి కొచ్చంబలం నుండి వలియమంవలం వరకు సంప్రదాయబద్ధమైన ఆచారాలతో కొనసాగింది. ఈ ఊరేగింపులో పెరియోన్ రాజేష్ పురయట్టి కలరి కంబిల్లి కరణవర్ కంబిల్లి శంకరన్ వేణుగోపాల్‌లతో పాటు ఇతర కళాకారులు దేవదాస్ అయ్యప్పన్ అనిల్ చంద్ర అజయ్ తత్తమై ప్రసాద్ మణికంఠన్ పాల్గొన్నారు.కార్యవర్గ సభ్యులు కె. అయ్యప్ప దాస్ షాజీ మూతేడన్ సంతోష్ నిలయదత్ సుధి శ్రీనివాసన్, కళాధరన్ ఎ.సి, ఎం.జి. హరీష్, కుట్టిప్పుళ మోహనచంద్రన్ స్వామి మరియు ఇతర భక్తులు ముందుండి ఈ వేడుకను నడిపించారు.

## నారాయణగూడా పద్మశాలి భవన్, రాజ్‌మొహల్లాలో మెగా జాబ్ మేళా ఘనంగా నిర్వహణ





**నారాయణగూడా, జనవరి 12( ప్రభాత సూర్య ):** నారాయణగూడా పద్మశాలి భవన్, రాజ్‌మొహల్లా లో అఖిల భారత పద్మశాలి సంఘం, నేతన్న యాత్ర కమిటీ మరియు అఖిల భారత పద్మశాలి సంఘం రాజకీయ విభాగం ఆధ్వర్యంలో బొల్లా శివశంకర్ నేతృత్వంలో, ప్రధాన కార్యదర్శి డాక్టర్ సమతా ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా విజయవంతంగా నిర్వహించబడింది. ఈ జాబ్ మేళాకు సుమారు 800 మంది నిరుద్యోగ యువత హాజరయ్యారు. ఈ జాబ్ మేళాలో టెక్ మహీంద్రా, జెన్‌ప్యాక్ట్ వంటి సాఫ్ట్‌వేర్ కంపెనీలు, బ్యాంకులు, ప్రముఖ ఔషధ కంపెనీలు, నగరంలోని ప్రముఖ ఆసుపత్రులు మరియు వివిధ రంగాలకు చెందిన సుమారు 50 కంపెనీలు పాల్గొని ఉద్యోగ ఎంపికలు నిర్వహించాయి. ఈ సందర్భంగా మాట్లాడిన బొల్లా శివశంకర్ త్వరలోనే తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాల్లో, మహారాష్ట్రలో సోలాపూర్, అలాగే ఆంధ్రప్రదేశ్‌లో విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి పట్టణాలలో కూడా ఇలాంటి జాబ్ మేళాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళాలో సుమారు 100 మంది అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు వారి తల్లితండ్రులు సంతోషం తెలియజేశారు, ఈ కార్యక్రమానికి కందగట్ల స్వామి, అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షులు గడ్డం జగన్నాథం, గుండు ప్రభాకర్ , వానపల్లి వెంకటరావు , కొక్కుల దేవేందర్ ,వనం విశ్వనాథం , చిల్వేరు పురుషోత్తం ,తిలక్ ,జైరాజు ,కటకం రాము మహిళా ప్రముఖులు వనం దుష్యంతుల ,పొరండ్ల శారద,నేతన్న యాత్ర టీమ్ సభ్యులు అరుణ పి,సంతోషి కొండబట్టిని,అమరావతి,కీర్తన,రేఖ ,స్వప్న విజయవంతంగా నిర్వహించడంలో విశేషంగా సహకరించారు.



## నిమ్మలరామకృష్ణగౌడ్ జన్మదిన సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు, ముగ్గుల పోటీలు..

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** హాఫీజ్ పేట్ డివిజన్ కి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నిమ్మల రామకృష్ణ గౌడ్ జన్మదినము ను పురస్కరించుకొని హాఫీజ్ పేట్ పారిశుధ్య కార్మికులకి చీరల పంపిణీ, సుమారు 500 మందికి అన్నదాన కార్యక్రమం లను నిర్వహించారు. అనంతరం నిమ్మల అరుణ, శాంతి రామకృష్ణ గౌడ్ ల అద్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలకి ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. పోటీ లో గెలిచిన విజేతలకి మొదటి బహుమతి గా మిక్సర్ గ్రైండర్ ను పుష్ప, రెండవ బహుమతి గా ప్రేజర్ కుక్కర్ ను సురేఖ, మూడవ బహుమతి మినీ ప్రేజర్ కుక్కర్ ను వాణి లకి అందజేశారు. పోటీలో పాల్గొన్న మహిళలకి చీరలు పంపిణీ చేయడం జరిగింది. ముగ్గుల పోటీలలో పాల్గొన్న చిన్నారుల కి టిఫిన్ బాక్స్ లను బహుమతులు గా అందించారు. అనంతరం నిమ్మల రామకృష్ణగౌడ్ చే కేక్ కట్ చేయించి శాలువాలతో సత్కరించి మిత్రులు, శ్రేయోభిలాషులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిమ్మల వేణు గోపాల్ పటేల్, అరుణ, మేరాజ్, రాజు, నదీం, విఠల్, విజయ్, సోమేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## గట్టుప్పల్ మండలం గ్రామాల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది



**గట్టుపల్ ప్రభాత సూర్య జనవరి12:** గట్టుప్పల్ మండలం గ్రామాల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది, గ్రామాల కమిటీలు, మండల కమిటీ వేయడం జరిగింది, సభాధ్యక్షులు సిలువేరు దుర్గయ్య జిల్లా రాజకీయ విభాగం కన్వీనర్, ఆధ్వర్యంలో పిల్లిగుండ్ల రామాలయం వద్ద సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది, మండల కులస్తులు, జిల్లా కమిటీ నాయకులు, నాయకులు రాష్ట్ర కమిటీ నాయకులు స్వామి వారిని దర్శనం చేసుకోవడం జరిగింది, ఆ స్థలములు సమావేశం ఏర్పాటు చేసుకోవడం గ్రామ కమిటీలు వేయడం మండల కమిటీ వేయడం జరిగింది, తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘశీ(౧=ఖూ ) రాష్ట్ర అధ్యక్షులు నడికుడా జయంత్ రావు నాయకత్వంలో రాష్ట్ర కమిటీ సూచనలతో, ఈరోజు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్కాజిగిరి దయానంద్ ఆధ్వర్యంలో, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం.రాష్ట్ర విద్యార్థి విభాగం అధ్యక్షులు కమ్మంపటి సత్యనారాయణ నల్లగొండ జిల్లా కన్వీనర్ రాధార బిక్షపతి జిల్లా కో కన్వీనర్ గంగాధరి వెంకటేశ్వర్లు గట్టుప్పల్ మండలం కన్వీనర్ చిలివేరు ప్రదీప్, మునుగోడు మండలం కన్వీనర్ ఖమ్మంపాటి భూపాల్, మునుగోడు నియోజకవర్గము ఇంచార్జ్ చిరువేరు సత్తయ్య, నకరికల్ నియోజకవర్గం ఇంచార్జ్ వెంకన్న, మిర్యాలగూడెం నియోజకవర్గం ఇంచార్జ్ జమ్మిశెట్టి వేణుగోపాల్, జిల్లా కార్యవర్గ సభ్యులు తాడూరు చంద్రం, కామిశెట్టి శ్రీనివాస్, మరియు మల్కాజిగిరి యాదయ్య గట్టుప్పల్ మండలం కులస్తులు హాజరైనారు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్కాజిగిరి దయానంద్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వస్తువులని నిషేధించాలి మట్టి పాత్రని వాడాలని తెలియపరిచినారు, గ్రామ కమిటీలు మండల కమిటీలు బలోపేతం కావాలని తెలియపరిచినారు, రాబోయే రోజుల్లో కుమ్మరులు సమాజానికి మేలు చేసేవారు కుమ్మరి వారు అని తెలియపరిచినారు

## దేశవ్యాప్త సన్యాన్ జయప్రదం చేయండి

**మునుగోడు ప్రభాత సూర్య జనవరి12:** కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోర్సులు రద్దు చేయాలని ఫిబ్రవరి 12న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు కోరారు. సోమవారం మునుగోడు మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక రైతు , వ్యవసాయ కూలీలకు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త ఉద్యమంలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. జనవరి ఏడు నుంచి 18 వరకు లేబర్ కోడ్స్ విబి రామ్ జీ చట్టం జాతీయ విత్తన బిల్లు , విద్యుత్ సవరణ బిల్లు రద్దు కోరుతూ చేపట్టిన పోరాటాలు నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు పాల్గొనాలని కోరారు . ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు పగిళ్ల మధు , కట్ట లింగస్వామి , సింగపంగ నరేష్ తదితరులు ఉన్నారు.





# ప్రజల కోసం పనిచేసే కమ్యూనిస్టులను గెలిపించండి

### సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ



**చౌటుప్పల్.జనవరి 12. ప్రభాత సూర్య :** ప్రజల హక్కుల కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం, పోరాడే కమ్యూనిస్టులను గెలిపించాలని, ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలను ఓడించాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఎండి పాషా,అవ్వారి రామేశ్వరి అధ్యక్షతన జరిగిన సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ విస్తృత స్థాయి సమావేశంలో సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ నివేదిక ప్రవేశం పెట్టారు.ఈ సందర్భంగా జాన్ వెస్లీ పాల్గొని మాట్లాడుతూ... ట్రంపు ప్రపంచంలోని అన్ని దేశాలపై గుత్తాధిపత్యం కోసం బెదిరింపు చర్యలు చేస్తున్నారని, ఒక దేశ అధ్యక్షుడిని అరెస్టు చేయడం అనేక దేశాలను యుద్ధం వైపు ప్రోత్సహించడమే నాన్నారు.ఈ అహంకారమే అతని పతనానికి దారితీస్తుందని అన్నారు. ట్రంపు ప్రపంచ వ్యతిరేక విధానాలు చేస్తుంటే మోడీ ప్రభుత్వం అతన్ని సంతోషపెట్టడానికి అనేక ప్రయత్నాలు చేస్తున్నాడని అన్నారు. ఒక దేశ అధ్యక్షుడిని కిడ్నాప్ చేసి అరెస్టు చేసిన విషయమై ప్రపంచ దేశాలన్నీ ఖండించాయని కానీ ట్రంప్ కు కోపం వస్తుందని భయంతో మోడీ మాత్రం మౌనంగా ఉన్నారని, అదేవిధంగా దేశంలోని ప్రభుత్వ సంస్థలు అన్నిటిని ప్రైవేటుపరం చేయడానికి మోడీ ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. అందులో భాగంగా అడవుల్లో, కొండల్లో ఉన్న ఖనిజ సంపదను ఆదాని, అంబానీ లకు దోచిపెట్టడానికి మోడీ కృత నిశ్చయంతో ఉన్నాడని తెలిపారు.అందులో భాగంగానే అడవులకు, గిరిజనులకు,రక్షణగా ఉన్న నక్సలైట్లను దారుణంగా హత్య చేస్తున్నారని పేర్కొన్నారు.అడవులను నమ్ముకుని జీవిస్తున్న గిరిజనులను తరిమి వేయడం అమానుషమని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా నీరుగాచడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అందులో భాగంగానే ఈ పథకానికి పేరు మార్చడంతో పాటు నిధులు కూడా తగ్గించి 40% రాష్ట్ర ప్రభుత్వాలు, 60 శాతం కేంద్ర ప్రభుత్వం భరించే విధంగా చట్టాలు చేయడం పేదల కడుపులు కొట్టడమే నన్నారు. కేంద్రంలో బిజెపి మతోన్మాద భావాజాలాలను పెంచుతూ మరొకవైపు కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలను లేబర్ కోడ్లను తీసుకొస్తూ పరిపాలన సాగిస్తుందని, రానున్న కాలంలో బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అనంతరం సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్సీ చెరిపెల్లి సీతారాములు మాట్లాడుతూ.. గ్రామాల్లో బిజెపి ప్రభుత్వం భావజాల వ్యాప్తి రోజురోజుకు పెరుగుతుందని ప్రపంచమంతా శాస్త్రీయంగా అభివృద్ధి చెందుతూ ఉంటే మన దేశంలో మాత్రం మూడ ఆచారాలకు కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని విమర్శించారు. దేశంలో, రాష్ట్రంలో,సామాజిక అసమానతలు మహిళలపై దాడులు రోజురోజుకు పెరుగుతున్నాయని ఆవేదన వెలిబుచ్చారు. సోషలిస్టు దేశాల్లో ఎర్రజెండా పాలనలో ఆకలి, దారిద్రం,దోపిడీ , అణచివేత లేకుండా ప్రజలందరికీ విద్య, ఉద్యోగం,ఉపాధి అందించడానికి కృషి చేస్తున్నారని తెలిపారు. బిజెపి పాలనలో మాత్రం కులాల, మతాల ,పేరిట విద్వేషాలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా,వైద్యం, సామాన్య ప్రజలకు అందని ద్రాక్షలా మిగిలిపోయాయని అన్నారు. కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు.సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా గెలిచిన సర్పంచులు గ్రామంలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్న గ్రామాల అభివృద్ధికి పాటుపడాలన్న రాష్ట్ర ప్రభుత్వం తగిన నిధులు కేటాయించాలనన్నారు. కమ్యూనిస్టులు గెలిచిన చోట నిస్వార్ధంగా, గ్రామాల,మున్సిపాలిటీల, అభివృద్ధికై పాటుబడిన చరిత్ర ఉందని అన్నారు. కావున భవిష్యత్తులో జరగబోయే ఎన్నికల్లో ప్రజా సమస్యలపై పోరాడే,ప్రజా సమస్యల పరిష్కారానికై ,ప్రజల మధ్యన ఉండే కమ్యూనిస్టులను గెలిపించి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ , శ్రీనివాసచారి,యాదిరెడ్డి, బత్తుల దాసు,ఆకుల ధర్మయ్య,దండా అరుణ్ కుమార్,గోపగోని లక్ష్మణ్, తూర్పునూరు మల్లేశం, గోసిక స్వామి,గుర్రం నరసింహ,కందగట్ల ఆనంద్,ఉష్కావుల రమేష్,బొడ్డు అంజిరెడ్డి, కామిశెట్టి ప్రభాకర్, జయమ్మ,ధర్మ రెడ్డి ,దశరథ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**పెద్దూరు జనవరి 12 ప్రభాత సూర్య:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివ కుమార్ ఆధ్వర్యంలో పెబ్బేర్ మున్సిపాలిటీ కేంద్రంలో వివేకానంద జయంతి సందర్భంగా వివేకానంద విగ్రహంనికి పూలమాలవేసి నివాళులర్పించారు . శివకుమార్ మాట్లాడుతూ స్వామి వివేకానంద జనవరి 12 ,1863 వ సంవత్సరంలో జన్మించాడు అతి చిన్న వయసులోనే ఆధ్యాత్మికతకు అలవాటు పడి శ్రీ రామకృష్ణ పరమహంస దగ్గర శిష్యులుగా చేరి సన్యాసం పుచ్చుకొని భారతదేశం యొక్క సంస్కృతిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పడం అదేవిధంగా చికాగోలో జరిగిన సమావేశంలో వివేకనందుడు మాట్లాడినటువంటి మాటలకు ఆకర్షితులైనటువంటి ప్రజల యొక్క ఆకాంక్షను మేలుకొలుపుతూ ఉపన్యాసించడం కారణంగా ప్రపంచ దేశాలు ఈరోజు భారతీయ సంస్కృతిని కొనియాడుతున్నాయి అదే విధంగా ఈ దేశాన్ని మార్చేది ఈ సమాజన్ని నడిపేది యువతే అని ఈ మాటను వంద సంవత్సరాల క్రితమే ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు వివేకానంద అని అన్నారు లేచి రండి యువకులారా లక్ష్యం చేరేవరకు ఆగకండి అని విద్యార్థి అంటే పుస్తకంతో పరిమితమైన వాడు కాదు అని దేశ భవిష్యత్తు మోసె యోధుడని ఆనాడు వివేకనంద చెప్పాడు.. కానీ నేడు విద్య వ్యాపారం అవుతుంది ,యువతను దారి తప్పించే శక్తులు పెరుగుతున్నాయి , జాతీయ భవనను కించపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయి ఇలాంటి సమయంలో వివేకానందుని భావజాలంతో దేశభక్తితో విద్యార్థి సమస్యలపై పోరాడే ఏకైక విద్యార్థి సంఘం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మాత్రమే అని ఇనుప కండరాలు ఉక్కునరాలు వజ్ర సంకల్పం కలిగిన వంద మంది యువకులను ఇస్తే ఈ ప్రపంచాన్ని మార్చేస్తానని చెప్పిన వివేకానందుని మాట మనమంతా స్ఫూర్తిగా తీసుకోవాలి. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పి జె ఆర్ జయంతి వేడుకలు..

**మాదాపూర్ ప్రభాత సూర్య :** మాజీ మంత్రి పీ జే ఆర్ జయంతి వేడుకల సందర్భంగా మాదాపూర్ లో నీ అయ్యప్ప సొసైటీ లేబర్ అడ్డా వద్ద నూకల ప్రేమ్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో పీ జె ఆర్ విగ్రహం కి పూలమాల వేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పేదల పక్షపాతి గా సహెూసో పే పోరాటాలు చేసి ప్రభుత్వం కీ వారి సమస్యల ను వివరించి ప్రభుత్వం నుండి వారికి సహాయ సహకారాలు అందించిన కార్మిక నేత , మంత్రి పీజేఆర్ అని పేదలకి గృహ వసతి కల్పించడం, ఇళ్ళ పట్టాలు ఇప్పించడం లో విశిష్ట సేవలను స్మరించుకుంటూ ఆయనకి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో అశోక్,బాల్ రాజు , రాజవెల్లి, జెగన్, జలవేంకటేష్, సుధాకర్, సర్దార్,విజయ్ , రాము స్వామి , ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.





## ప్రజావాణిలో కలెక్టర్ కు వినతి - కన్వీనర్ అవుట రవీందర్

**నల్గొండ ప్రభాత సూర్య :** నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో భాగంగా డబల్ బెడ్ రూమ్ కన్వీనర్, అవుట రవీందర్, కో కన్వీనర్ గంజి నాగరాజ్ సోమవారం కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో లాటరీ ద్వారా ఎంపికైన అభ్యర్థులకు నివాసం కల్పించాలని, డబల్ బెడ్ రూమ్ లోని వెంటనే నివాసం కల్పించాలని అద్దె రూములలో ఉంటూ కిరాయిలను కట్టలేక, చాలీ చాలని జీతాలతో కుటుంబ పోషణ భారంగావుతుందని ఆవేదనని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కోమటిరెడ్డి వెంకటరెడ్డి తక్షణమే దీనిపై స్పందించి త్వరగా నివాసం ఏర్పాటు చేసే విధంగా న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంజి రాజేష్, ఆవుల అనురాధ, ఎండి సిరాజ్, గౌస్, లాజర్, డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ,ఎస్టీ స్మశాన వాటికలో మట్టి తవ్వకాలు నిలిపివేయాలి - శేషమ్మ గూడెం నివాసులు




**నల్గొండ ప్రభాత సూర్య:** నల్గొండ పట్టణం పానగల్లు చెరువు గేటు క్రింది భాగంలో శేషమ్మ గూడెం ఎస్సీ, ఎస్టీ స్మశాన వాటికను అక్రమంగా, తవ్వకాలు జరుపుతున్నారని సోమవారం శేషమ్మ గూడెం ఎస్సీ ఎస్టీ వాసులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మా తాతల ముత్తాతల నుండి ఈ యొక్క భూమిలో సమాధులు ఉంటున్నాయని ఆఖరికి అస్తికలను కూడా ఎత్తుకొని పోయారు ఇది చాలా బాధాకరం, జిల్లా కలెక్టర్, ఎస్పీ మరియు మైనింగ్ ఉన్నతాధికారులు తక్షణమే దీనిపై విచారించి తక్షణమే మట్టి తవ్వకాలను నిలిపేయాలని ప్రభుత్వాన్ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు అశోక్, బండమీద కిరణ్, అద్దంకి నాగయ్య, రాంబాబు, పెరం బన్నీ, పెరం రాములు, రుద్రాక్ష యాదగిరి, బండమీద వెంకన్న శేషమ్మ గూడెం నివాసులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో వివేకనంద జయంతి

**నల్గొండ ప్రభాకర్ సూర్య :** నల్గొండ పట్టణం పానగల్ లో అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో వివేకానంద జయంతి సందర్భంగా వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రాజు మాట్లాడారు యువతి, యువకులు మంచి క్రమశిక్షణతో నడవాలని నిద్ర కోపం భయం అలసట సోమరితనం పని వాయిదా వీటిని అన్నింటిని వీడాలని జయం నీదే అని తెలిపారు. అనంతరం వాహనదారులకు హెల్మెట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, రామ్, యాదగిరి,కొండ నరేష్, జీవన్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పి జె ఆర్ జయంతి వేడుకలు..

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** మాజీ మంత్రి పీ జే ఆర్ జయంతి వేడుకల సందర్భంగా చందా నగర్ లోని పీ జె ఆర్ విగ్రహం వద్ద శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వి. జగదీశ్వర్ గౌడ్, ఎంబిసి చైర్మెన్ జెరిపేటి జైపాల్ లు ఆయన విగ్రహం కి పూలమాల వేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. పేదల పక్షపాతి గా సహెూసో పే పోరాటాలు చేసి ప్రభుత్వం కీ వారి సమస్యల ను వివరించి ప్రభుత్వం నుండి వారికి సహాయ సహకారాలు అందించిన కార్మిక నేత , మంత్రి పీజేఆర్ అని పేదలకి గృహ వసతి కల్పించడం, ఇళ్ళ పట్టాలు ఇప్పించడం లో విశిష్ట సేవలను స్మరించుకుంటూ ఆయనకి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ గౌడ్, రామ కృష్ణ, శంకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# పులిపాటి నగర్‌లో ఘనంగా ముగ్గుల పోటీలు

**ఖమ్మం( సూర్య ప్రతినిధి ):** ఖమ్మం నగరం లోని మమతా రోడ్డుపై గల పులిపాటి నగర్--2, 20వ డివిజన్ పరిధిలో పులిపాటి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలు అంగరంగ వైభవంగా ముగిశాయి. వీక్షకులను ఆకట్టుకునే విధంగా జరిగిన ఈ కార్యక్రమంలో ఖమ్మం పట్టణంలో కనీవినీ ఎరుగని రీతిలో సుమారు 326 మంది మహిళలు ఉత్సాహంగా పాల్గొని తమ కళాత్మక ప్రతిభను ప్రదర్శించారు. ఈ ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబరిచిన మహిళలకు ప్రథమ బహుమతిగా రూ.5,000, ద్వితీయ బహుమతిగా రూ.3,000, తృతీయ బహుమతిగా రూ.2,000 నగదు బహుమతులు ప్రకటించారు. అలాగే పోటీలో పాల్గొన్న ప్రతి మహిళకు కన్సోలేషన్ బహుమతులు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ బహుమతులను రిపబ్లిక్ డే సందర్భంగా రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చేతుల మీదుగా తుమ్మల యుగంధర్ మరియు ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ఘనంగా



అందజేయనున్నట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా పులిపాటి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ ముగ్గుల పోటీలు సాంప్రదాయ సాంస్కృతిని కాపాడడమే కాకుండా మహిళల్లో ఐక్యతను సామాజిక అనుబంధాన్ని మరింత బలోపేతం చేశాయని తెలిపారు. అంచనాలకు మించి మహిళలు పాల్గొనడంతో కార్యక్రమం ఘన విజయాన్ని సాధించిందని పేర్కొంటూ, సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు డాక్టర్ పులిపాటి ప్రసాద్ యర్నాటి కోటేశ్వరరావు ఎర్రబోతుల వెంకటేశ్వర రెడ్డి మంగపతి వీరారెడ్డి



పట్నాయక్ వెంకటేశ్వర్లు చింతలపూడి పైడిపల్లి నాగేశ్వరరావు రామచంద్ర రావు వీరభద్రరావు కిలారు నీరజ బైరెడ్డి శ్రీలత పుల్లయ్య వెంకటేశ్వరరావు పీవీ సత్యనారాయణ తుమ్మటి ప్రభాకర్ రెడ్డి కొంగర మాధవరావు సుధాకర్ పుల్లారెడ్డి పాలవాయి వెంకటేశ్వర్లు తూనుగుంట్ల సంతోష్ చక్రవర్తి సిద్ధంశెట్టి శ్రీకాంత్ కోదుమూరు భద్రయ్య కొదుమూరు జగన్నాథం కొంకిమళ్ళ మృత్యుంజయ గుప్త గుమ్మడవెల్లి శ్రీనివాస్ మాశెట్టి వరప్రసాద్ కాజా వెంకటేశ్వర్లు వందనపు సామ్రాట్ గుప్తా పులిపాటి నగర్ ప్రాంతవాసులు పాల్గొన్నారు.

## వివేకానంద జయంతి సందర్భంగా ముగ్గుల పోటీలు

**పెబ్బేరు జనవరి12 ప్రభాత సూర్య :** యువత స్వామి వివేకా నందను స్ఫూరిగా తీసుకు ని ముందుకు సాగాలని కాంటెస్టెడ్ సర్పంచ్ అభ్యర్థి సుధారాణి పేర్కొన్నారు. పెబ్బేరు మండలం రంగాపురం గ్రామంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా సోమవారం స్వామి వివేకానంద యూత్ ఆధ్వర్యంలో యువజన దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు.కాంగ్రెస్ సీనియర్ నాయకులు బి. రాంచంద్రారెడ్డి అధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ఐ యుగేందర్ రెడ్డి పాల్గొని గ్రామస్తులకు స్వామి వివేకానంద జయంతి సందర్భంగా శు భాకాంక్షలు తెలిపారు.ముగ్గుల పోటీల్లో పాల్గొన్న వారికి కాంటెస్టెడ్ సర్పంచ్ అభ్యర్థి సుధారాణి చేతుల మీదుగా బహుమతుల ప్రధానం చేశారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... భారతదేశ ఖ్యాతిని, సంస్కృతీ సంప్రదాయాలను ప్రపంచానికి చాటిచెప్పారని ఆమె పేర్కొన్నారు.యువత చేతు ల్లోనే దేశభవిష్యత ఆధారపడి ఉంటుందన్నారు. యువతీ, యువకులు అన్ని రంగాల్లో రాణిస్తూ ఆదర్శవంతంగా నిలుస్తున్నారన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మహిళా సంఘాల నాయకులు,అంగన్వాడి కార్యకర్తలు, బాలికలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**పెద్దూరు జనవరి 12 ప్రభాత సూర్య:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివ కుమార్ ఆధ్వర్యంలో పెబ్బేర్ మున్సిపాలిటీ కేంద్రంలో వివేకానంద జయంతి సందర్భంగా వివేకానంద విగ్రహం నికి పూలమాలవేసి నివాళులర్పించారు . శివకుమార్ మాట్లాడుతూ స్వామి వివేకానం ద జనవరి 12 ,1863 వ సంవత్సరంలో జన్మిం చాడు అతి చిన్న వయసులోనే ఆధ్యాత్మికతకు అలవాటు పడి శ్రీ రామకృష్ణ పరమహంస దగ్గర శిష్యులుగా చేరి సన్యాసం పుచ్చుకొని భారతదేశం యొక్క సంస్కృతిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పడం అదేవిధంగా చికాగోలో జరిగిన సమావేశంలో వివేకనందుడు మాట్లాడినటువంటి మాటలకు ఆకర్షితులైనటువంటి ప్రజల యొక్క ఆకాంక్షను మేలుకొలుపుతూ ఉపన్యాసించడం కారణంగా ప్రపంచ దేశాలు ఈరోజు భారతీయ సంస్కృతిని కొనియాడుతున్నాయి అదే విధంగా ఈ దేశాన్ని మార్చేది ఈ సమాజన్ని నడిపేది యువతే అని ఈ మాటను వంద సంవత్సరాల క్రితమే ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు వివేకానంద అని అన్నారు లేచి రండి యువకులారా లక్ష్యం చేరేవరకు ఆగకండి అని విద్యార్థి అంటే పుస్తకంతో పరిమితమైన వాడు కాదు అని దేశ భవిష్యత్తు మోసె యోధుడని ఆనాడు వివేకనంద




చెప్పాడు.. కానీ నేడు విద్య వ్యాపారం అవుతుంది ,యువతను దారి తప్పించే శక్తులు పెరుగుతున్నాయి , జాతీయ భవనను కించపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయి ఇలాంటి సమయంలో వివేకానందుని భావజాలంతో దేశభక్తితో విద్యార్థి సమస్యలపై పోరాడే ఏకైక విద్యార్థి సంఘం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మాత్రమే అని ఇనుప కండరాలు ఉక్కునరాలు వజ్ర సంకల్పం కలిగిన వంద మంది యువకులను ఇస్తే ఈ ప్రపంచాన్ని మార్చేస్తానని చెప్పిన వివేకానందుని మాట మనమంతా స్ఫూర్తిగా తీసుకోవాలి. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ పల్లె కిషోర్ కుమార్‌కు ఘన సన్మానం

**నల్గొండ ప్రభాత సూర్య :** జేఎన్ఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అవార్డు ప్రదానం తెలుగు నాటక రంగం, సంగీత కళలు, పద్య సాహిత్యం, తబలా వాయిద్యం, చర్మ వాయిద్యాల రంగాలలో తన అపూర్వ ప్రతిభతో ప్రత్యేక గుర్తింపు పొందిన ప్రముఖ కళాకారుడు సూర్యాపేట ఎస్పీ ఆఫీసులో ఏ ఆర్ ఎస్ ఐ, అంబేద్కర్ అవార్డు గ్రహీత , జనయేత్రీ ఫౌండేషన్ నల్గొండ జిల్లా ప్రెసిడెంట్ ,డాక్టర్ పల్లె కిషోర్ కుమార్, గారిని జేఎన్ఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఆంధ్రప్రదేశ్‌లో సంక్రాంతి సంబరాల సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో, ఝాన్సీ ఫౌండేషన్ చైర్మన్ స్థాపించిన జేఎన్ఎస్ ఫౌండేషన్ ద్వారా వివిధ కళా రంగాలలో విశేష సేవలు



అందిస్తున్న కళాకారులను గుర్తించి అవార్డులు ప్రకటించారు.ఈ సందర్భంగా, సంగీతం, నాటకం, పద్యకళ, తబలా మరియు చర్మ వాయిద్యాలలో తన విశిష్ట ప్రతిభను ప్రదర్శిస్తూ తెలుగు కళారంగానికి విశేష సేవలు అందిస్తున్న మరియు ఈ మధ్యనే హర్యానా గవర్నర్ చేతులమీదుగా ఇంటర్నేషనల్ అవార్డు అందుకున్న డాక్టర్ పల్లె కిషోర్ కుమార్ ,ని ప్రత్యేకంగా ఎంపిక చేసి అవార్డు ప్రదానం చేశారు.కళా మైలురాయిగా నిలిచిందని, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని కార్యక్రమ నిర్వాహకులు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పలువురు సినీ రాజకీయ ప్రముఖులు, మరియు మిత్రులు జనయత్రీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మునీర్, సీనియర్ జర్నలిస్టు షేక్ జహీర్, తదితరులు పాల్గొన్నారు.

# యువతకు స్ఫూర్తిదాయకుడు స్వామి వివేకానందుడు

### మత్తు పదార్థాలకు దూరంగా యువత

### ఆరోగ్యకర జీవనశైలితో దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలి.

ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 12: యువతలో దేశభక్తి, ఆత్మవిశ్వాసం, సేవాభావం పెంపొందించడంలో స్వామి వివేకానందుడి బోధనలు ఎంతో ప్రేరణనిస్తాయని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పాండు అన్నారు. ఈ సందర్భంగా కొత్త బస్టాండ్ సమీపంలోని స్వామి వివేకానంద విగ్రహానికి అదనపు కలెక్టర్ పాండు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్వామి వివేకానందుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ



స్వామి వివేకానంద జయంతిని జాతీయ యువజన దినోత్సవంగా నిర్వహించడం ద్వారా యువతలో చైతన్యం, బాధ్యతాభావం పెంపొందించాలనే ఉద్దేశం ఉందన్నారు. వివేకానందుడు యువతను లక్ష్యంగా చేసుకుని చెప్పిన సందేశాలు నేటి సమాజానికి మరింత ఉపయోగకరమని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు సేవ చేయడంలో నైతిక విలువలు, బాధ్యతా భావంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ పాండు సూచించారు .కష్టపడి పనిచేయడం, క్రమశిక్షణ, నైతిక విలువలతో ముందుకు సాగితేనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన సూచించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని, శారీరక, మానసిక దృఢత్వంతో దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన సంక్షేమ అధికారి అఖిలేష్ రెడ్డి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.